నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 11-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 235 పేజిలు:6 వెల: రూ.1/-

స్వపరిపాలనలో సుపరిపాలన అందిస్తున్నాం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జూన్ 10:తెలంగాణ రాష్ట్రం 9 వసంతాలు పూర్తి చేసుకుంది. దశాబ్ది ఉత్సవాల్లో ఇవాళ సుపరిపాలన దినోత్సవం అని రాష్ట్ర ఐటీ, మున్సిపాలిటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. తెచ్చుకున్న రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నాం. గతంలో 10 జిల్లాలు ఉండేవి. స్వరాష్ట్రంలో 33 జిల్లాలు చేసుకున్నాం. కొత్త మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం. అధికార వికేంద్రీకరణతో పరిపాలన ప్రజలకు చేరువైంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి. అప్పుడే ఏ ప్రభుత్వమైనా ప్రజల మన్ననలు పొందుతోంది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్ర జనాభా సుమారు 4 కోట్లు. కోటి 25 లక్షల మంది హైదరాబాద్‌లో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం పని చేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజల సమస్యలు స్థానికంగానే అధికారులు పరిష్కరించాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు రావడమంటే ఆ వ్యవస్థలో లోపమున్నట్లు లెక్క కేటీఆర్ తెలిపారు. కరోనా టైంలోనూ హైదరా బాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగాయని కేటీఆర్ గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది చేసిన పని చరిత్రలో నిలిచిపోతది. మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేయడం థ్యాంక్‌లెస్ జాబ్. స్వచ్ఛ హైదరాబాద్‌కు ప్రజల సహకారం అవసరం. పురపాలన అనే మాటలోనే ప్రజల భాగస్వామ్యం ఇమిడి ఉంది. ప్రపంచంలో అద్భుతమైన టోక్యో నగరంలా హైదరాబాద్ మారాలి. తెలంగాణ వచ్చినప్పటికీ, ఇప్పటికీ హైదరాబాద్ ఎంతో మారిందని కేటీఆర్ వివరించారు.

హైదరాబాద్‌లో ప్రతి రోజు 8 వేల మెట్రిక్ టన్నుల చెత్తను లిఫ్ట్ చేస్తున్నాం అని మంత్రి తెలిపారు. పొడి చెత్త ద్వారా కరెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. తడి చెత్త ద్వారా రూ. 200 కోట్లు సంపాదిస్తున్నాం. హైదరాబాద్‌లో మురుగునీటిని శుద్ధి చేస్తున్నాం. నగరంలో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బ్రహ్మాండమైన రైతు వేదికలు నిర్మించామని కేటీఆర్ చెప్పారు. పల్లె, పట్టణ ప్రగతితో గ్రామాలు, నగరాల రూపురేఖలు మారిపోయాయి. దేశంలో 3 శాతం కంటే తక్కువ జనాభా ఉన్న తెలంగాణ జాతీయ అవార్డుల్లో 30 శాతం సాధించింది. సీఎం కేసీఆర్ ఇచ్చిన ధైర్యంతో మిషన్ భగీరథను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని కేటీఆర్ స్పష్టం చేశారు.

మలేషియాలో ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

హైదరాబాద్, జూన్ 10:తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను మలేషియా దేశంలో బీఆర్ఎస్ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సాధన కోసం అమరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మలేషియా ఎన్ఆర్ఐ శాఖ అధ్యక్షుడు చిరుత చిట్టిబాబు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో ఉద్యమ నేత కేసీఆర్ సబ్బండ వర్ణాలను ఏకం చేసి తెలంగాణను శాంతియుతంగా సాధించారని అన్నారు.

గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని ఆయన వివరించారు. తెలంగాణ మాదిరిగా భారత దేశం అభివృద్ధి కోసం టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ లక్ష్యాల కోసం మలేషియా ఎన్ఆర్ఐ శాఖ తమ వంతు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మారుతి కుర్మ, కార్యదర్శి సందీప్ కుమార్ లగిశెట్టి, మైటా డిప్యూటీ ప్రెసిడెంట్ సత్య, మైటా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి , కోర్ కమిటీ సభ్యులు మునిగల అరుణ్, బొడ్డు తిరుపతి,గద్దె జీవన్ కుమార్, రమేష్ గౌరు, సత్యనారాయణరావ్ నడిపెల్లి, హరీష్ గుడిపాటి, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సభ్యులు శ్యామ్, పూర్ణ చందర్ రావు, నవీన్ గౌడ్ పంజాల, కిషోర్, క్రాంతి , గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

స్వీయ రక్షణతో పాటు కుటుంబం క్షేమం కోసం హెల్మెట్ ధరించండి-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి): ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్–రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాల వలన ప్రాణ నష్టాన్ని నియంత్రించడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కట్టడి చేసేందుకుగాను తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పునస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి గాంధీ,అంబేద్కర్,గోపాల్ నగర్, కొత్త బస్టాండ్,నేతన్న చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూవాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని,ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం వుందని. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భవించవద్దని, అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ముఖ్యంగా తమ కుటుంబ క్షేమంకన్నా మన క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేననిప్రతి వాహనదారుడు క్రమశిక్షణతో వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చుని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు.

వాహనదారులు జరిమానాలు పడ్డాయని అనుకోకుండా వుండాలంటే ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతోంది. కావున, ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు.ప్రతి ఒక్కరు ఐసిస్ మార్క్ ఉన్న హెల్మెట్ లను వాడాలని తక్కువ ధర గలా హెల్మెట్ లను వాడటం వలన కలుగు అనర్ధాలను వివరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు అవగాహన కల్పించి హెల్మెట్ లను ఎస్పీ అందజేశారు. జిల్లాలో హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శనివారం అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు..ఈ ర్యాలీలో డిఎస్పీ రవి కుమార్, సి.ఐ లు అనిల్ కుమార్, ఉపేందర్, ఆర్.ఐ యాదగిరి,ఎస్.ఐ లు సిబ్బంది యువకులు పాల్గొన్నారు..

గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల గడువు పొడగింపు

హైదరాబాద్, జూన్ 10:2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి గడువును ఈ నెల 15 వరకు అధికారులు పొడిగించారు. ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయసంస్థ కార్యదర్శి రోనాల్డ్ రోజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్‌ను నిర్వహించడంతోపాటు అర్హత సాధించిన విద్యార్థుల మొదటి జాబితాను ఇటీవలనే విడుదల చేశారు. 10వ తేదీలోగా కేటాయించిన గురుకులాల్లో అడ్మిషన్ రిపోర్ట్ చేయాలని సూచించారు. తాజాగా అందుకు సంబంధించిన గడువును 15వ తేదీ వరకు పొడిగించారు.

నేటి కందం– నేటికి అందం

కం॥ సుందరమయముగ - సతతము
చిందర వందరలు తేసి చిత్తు భ్రమములుగా
నందరి బ్రతుకుల మార్చ్- మ
నందుండు డుండించు తగిన యుగముల నెల్లన్!!

–రాధశ్రీ
సెల్:9494481210

(జూన్ 11 జీవితాన్ని సుందరమయం చేసుకునే జాతీయ దినత్సవం....)

అన్ని రంగాల్లో తెలంగాణ గణనీయమైన పురోగతి : సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్, జూన్ 10:తెలంగాణ రాష్ట్రం ఈ 9 ఏండ్ల కాలంలో అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో దేశంలో మరే రాష్ట్రం సాధించని అభివృద్ధిని తెలంగాణ సాధించిందని శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు తెలంగాణ సుపరిపాలన దినోత్సవంగా పాటించారు. ఈ సందర్భంగా ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి సీఎస్ శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీజీపీ అంజనీ కుమార్, ప్రిన్సిపల్ సీసీఎఫ్ డోబ్రీయల్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, సుపరిపాలన, శాంతి భద్రతల పరిరక్షణ ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా ఆయా రంగాల్లో రికార్డు స్థాయిలో పురోగతి ఉందని వివరించారు. 2014కు ముందు హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ ప్రాంతంలో వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి ఉండేది. వాటర్ ట్యాంక్‌లకు కూడా పెద్ద ఎత్తున పైరవీలు చేయాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని తెలిపారు. గతంలో వేసవి కాలం వచ్చిందంటే జిల్లా కలెక్టర్లతో సహా ప్రభుత్వం సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లు రూపొందించే విధానం ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని ఆమె పేర్కొన్నారు.

ఈ 9 ఏండ్లలో ఎన్నో అద్భుతాలు సృష్టించామని, దీనికి ప్రధాన కారణం సీఎం కేసీఆర్ ప్రణాళికలేనని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ రెవల్యూషన్ అనేది ఒక గొప్ప కార్యక్రమమని, హరితహారంలో నాటిన మొక్కల్లో దాదాపు 90 శాతం మొక్కలు మనుగడ సాధించడం ఒక అద్భుతం అని అన్నారు. రాష్ట్రంలో ప్రసూతి మరణాలలో గణనీయమైన తగ్గుదల సాధించామని, ఇమ్యూనైజషన్ పెరిగిందని, వైద్య ఆరోగ్య రంగంలో అద్భుతాలు చూశామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను 21 రోజులు నిర్వహించేందుకై రూపకల్పన చేయగా, ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తోందన్నారు. తన 34 ఏండ్ల సర్వీసులో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్నా అభివృద్ధి గతంలో చూడలేదని, దీనికి కారణం, ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి అంకిత భావంతో పనిచేయడమేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు కార్యదర్శులు తమ తమ శాఖలు సాధించిన విజయాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. వైద్య ఆరోగ్య రంగంలో సాధించిన విజయాలు, మార్పులపై వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి, వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మ మార్పులపై వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, మున్సిపల్ పరిపాలనలో ప్రవేశ పెట్టిన టీఎస్ బీపాస్‌పై మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, విద్యుత్ రంగంలో సంస్కరణలపై ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, రాష్ట్రంలో ఆర్థిక రంగ సంస్కరణలపై ఆర్థిక, ప్రణాళికా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్య రంగంలో మార్పులపై విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్య, ధరణి పోర్టల్‌పై రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, ఐటీ, పరిశ్రమల అభివృద్ధిపై ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పవర్ పాయింట్ ద్వారా వివరించారు.

కేసీఆర్ పేరు పచ్చబొట్టు వేయించుకున్న మంత్రి సత్యవతి రాథోడ్

హైదరాబాద్, జూన్ 10:ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తనకున్న అభిమానాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ –శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చాటుకున్నారు. తన చేతిపై కేసీఆర్ పేరును పచ్చబొట్టు వేయించుకున్నారు సత్యవతి రాథోడ్. గిరిజన యోధుడు కొమురం భీం సహచరుని వారసులతో మంత్రి సత్యవతి పచ్చబొట్టు వేయించుకున్నారు.

తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బంజారహిల్స్, రోడ్ నెం10 లోని బంజారా భవన్‌లో నిర్వహించిన గిరిజన సంస్కృతి ఉత్సవాల్లో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆదివాసీ, బంజారాలు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆదివాసీ బంజారాలు సిద్ధం చేసిన వివిధ రకాల ఉత్పత్తులు, ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు.

అయితే పచ్చబొట్టు స్టాల్ కనిపించడంతో మంత్రి సత్యవతి రాథోడ్ తన చేతిపై ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును పచ్చబొట్టు వేయాలని కోరారు. నిర్వహకులు పచ్చబొట్టు నొప్పితో కూడినది అని చెప్పినా, మంత్రి కేసీఆర్ పేరును వేయాలి అని వారికి తెలిపారు.

నొప్పిని భరిస్తూ కేసీఆర్ పేరు పచ్చబొట్టుగా వేయించుకున్నారు సత్యవతి.

కొమురం భీం సహచరుడు వెడ్మ రాము కోడలు రాంబాయి మంత్రికి పచ్చబొట్టు వేశారు. దీంతో ఆమెను అభినందించి, నగదు బహుమానం అందించారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతులను ప్రోత్సాహించాలని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేశారని మంత్రి స్పష్టం చేశారు. గిరిజన అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన చేప ప్రసాద పంపిణీ..

అభినందనలు తెలిపిన మంత్రి తలసాని

హైదరాబాద్, జూన్ 10:। చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అందరికీ అభినందనలు తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన చేప ప్రసాదం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి చేప ప్రసాదం పంపిణీ చేసిన బత్తిన హరినాథ్ గౌడ్, కుటుంబ సభ్యులు, అక్కడకు వచ్చిన వారికి ఉచితంగా అల్పాహారం, భోజనం అం దించిన స్వచ్ఛం సంస్థలు, వలంటీర్లు, జీహెచ్ఎంసీ, పోలీస్, ట్రాఫిక్, ఎలక్ట్రి కల్, వాటర్ వర్క్స్, హెల్త్, శానిటేషన్, ఫైర్, మత్స్య, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులతో పాటు ఎగ్జిబిషన్ గ్రౌండ్ సొసైటీ సభ్యులు, మీడియా ప్రతినిధులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

గోల్కొండ బోనాలకు ప్రత్యేక విశిష్టత: మంత్రి తలసాని

హైదరాబాద్, జూన్ 10: హైదరాబాద్‌లో ఆషాఢ బోనాల జాతర ఈ నెల 22న ప్రారంభం కానుంది. నెలరోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు గోల్కొండ కోటలోని జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ) అమ్మవారికి తొలిబోనంతో మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో బోనాల ఏర్పాట్లపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గోల్కొండ కోట వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. గోల్కొండ బోనాలకు ఎంతో విశిష్ఠత ఉన్నదని చెప్పారు. ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరుచేసిందన్నారు. ఈ నెలల 22 నుంచి ఆషాఢ బోనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్సవాలను నామమాత్రంగా నిర్వహించారని వెల్లడించారు.

గోల్కొండతో మొదలయ్యే బోనాల జాతర.. జూలై 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు , 10న రంగం నిర్వహించనున్నారు. వచ్చే నెల 16న ఓల్డ్ సిటీ బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల ఆధ్వర్యంలో ఊరేగింపు ఉంటుంది. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

గీత బీమా కింద గీత కార్మికులకు రూ.12.50 కోట్లు ఎక్స్ గ్రేషియా విడుదల : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, జూన్ 10:గీత వృత్తిలో పనిచేస్తూ ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ప్రభుత్వం రూ. 12.50 కోట్ల ఎక్స్ గ్రేషియాను విడుదల చేసింది. ఈ సందర్భంగా నిధుల విడుదల వివరాలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్‌శనివారం వెల్లడించారు. గౌడ వృత్తిదారుల కోసం కోకాపేటలోని 5 ఎకరాలలో నిర్మిస్తున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి జరిగే భూమి పూజలో ఎక్స్ గ్రేషియాను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌ఆదేశాల మేరకు ఇకపై గీత కార్మికులకు రైతుబీమా మాదిరిగా గీత కార్మికుల బీమాను అమలు చేస్తున్నామని వెల్లడించారు.

ప్రమాదవశాత్తు తాటి, ఈత చెట్లపై నుంచి పడి మరణించినా, శాశ్వత అంగ వైకల్యం చెందిన గీత కార్మికులకు అందించే ఎక్స్‌గ్రేషియాను నేరుగా వారి అకౌంట్లలో వారం రోజుల వ్యవధిలో జమ చేస్తామన్నారు. గీత కార్మికులు వారి ఆధార్ కార్డు, బ్యాంకు వివరాలు, లైసెన్సు వివరాలను, నామిని వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులకు అందజేయాలని సూచించారు.బాధితులు సమీపంలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌లో వివరాలు వారం రోజుల వ్యవధిలో అందించాలని కోరారు. బీమా స్కీంను సమర్థవంతంగా అమలు అయ్యేలా విధివిధానాలు త్వరగా పూర్తి చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫారాజ్ అహ్మద్‌ను మంత్రి ఆదేశించారు .

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

–బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ గోలి మోహన్

–చదువుపై దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి, తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టాలి

రాజన్న సిరిసిల్ల, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి): యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తమ తల్లిదండ్రుల పేరు నిలబట్టాలని, పట్టణానికి మంచి గుర్తింపు తీసుకురావాలని బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ గోలి మోహన్ అన్నారు.యాంటీ డ్రగ్స్ అగైనెస్ట్ ×డాక్టర్ గోలి మోహన్ క్రికెట్ టోర్నమెంట్× ను నిర్వహిస్తున్న రాయల్ క్రికెట్ క్లబ్. శనివారం క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి డాక్టర్ గోలి మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతగా నిలిచిన 27 వ వార్డు. టోర్నమెంట్ బహుమతులు ప్రధానం చేశారు. ముందుగా డాక్టర్ గోలి మోహన్ కి క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. రాయల్ క్రికెట్ క్లబ్ ఆర్గనైజర్స్ రాజు మరియు టిల్లు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గంలో చదువులో మరియు క్రిడల్లో ముందుండాలని కోరుకునే డాక్టర్ గోలి మోహన్ ని సంప్రదించగా వెంటనే స్పందించి నిర్వహిస్తాననడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.కౌన్సిలర్లు గోలి మహేష్ మరియు అన్నారం శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంత భారీ స్థాయిలో మొట్టమొదటిసారి ఇంత పెద్ద టోర్నమెంట్ నిర్వహిస్తున్న డాక్టర్ గోలి మోహన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ యువత కోసం మీరు చేస్తున్న కృషి అభినందించాల్సిన విషయమని, యువత రానున్న రోజుల్లో కచ్చితంగా మిమ్మల్ని బలపరుస్తారని వరుసగా నియోజకవర్గంలో మీరు చేస్తున్న కార్యక్రమాలు చూసి అన్ని రకాల వర్గాల ప్రజల మద్దతు లభిస్తుందని, మీకు విజయం చేకూరుతుందని అన్నారు.ముఖ్యఅతిథి డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ఎంతో మంది యువత డ్రగ్స్ కు అలవాటై తమ జీవితాల్ని పాడు చేసుకుంటున్నారని అమ్మా నాన్నలకుదూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో యువత అంతా ఊర్లో కాదు ఉద్యోగంలో ఉండాలి ఆర్థికంగా ఎదగాలి ఉన్నతమైన చదువులకు అమెరికా లండన్ కెనడా ఆస్ట్రేలియా లాంటి దేశాలు వెళ్లాలని అన్నారు. ఈరోజు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని యువతను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్నానని, వేములవాడ పట్టణంలో 28 వార్డుల్లో క్రికెట్ టోర్నమెంట్ యాంటీ డ్రగ్ అవగాహన నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతి ఒక్క యువకులు పాల్గొని ఈ టోర్నమెంటును విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలుతెలిపారు.రాబోయే రోజుల్లో ఈ వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చదువు క్రీడలు ఆర్థిక ఎదుగుదల జరిగేలా నూతన ప్రణాళికతో ముందుకు వస్తున్నానని అన్నారు. మనల్ని మత్తు పదార్థాలకు అలవాటు చేసి ఆర్థిక మూలాలపై దెబ్బతీస్తున్నారని అమ్మానాన్నలకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎవరు కూడా ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని కోరారు. మనలాంటి మధ్యతరగతి కుటుంబాలను ఎవరు ఆదుకోరని ఈరోజు మీ అందరి భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి నాకున్న సర్వస్వాన్ని వదులుకొని మీకోసం ముందుకు వస్తున్నానని మీరందరూ ఒక అన్నలాగా నన్ను ఆశీర్వదించాలని ముందుకు నడిపించాలని కోరారు. ఈ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన దక్షిణ కాశీ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారు ఉన్నారని ఇలాంటి పుణ్యక్షేత్రంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పట్టణం రాబోయే రోజుల్లో తెలంగాణలో కాకుండా ప్రపంచ నలుమూలల్లో పేరు ప్రతిష్టలు వచ్చేలా ముందుకు తీసుకెళ్తానని మనమందరం కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకుందామని దానికి నా తోడ్పాటు ఎల్లవేళలా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యునిగా పోటీ చేస్తున్నానని మీరందరూ నాకు మద్దతు ఇచ్చి ముందుకు నడిపించాలని కోరారు. అనంతరం విజేతలకు ప్రైజ్ మనీ తో పాటు మెమొంటోలు అందజేశారు.

చిన్నారి చేతులకు కార్మిక సంకెళ్లు..!

(12 జూన్ 'ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం' సందర్భంగా)

కరోనా, వాతావరణ ప్రతికూల విపత్తుల ఫలితంగా బాల కార్మికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా 217 మిలియన్ల బాల కార్మికులు (ప్రతి 10 మందిలో ఒకరు) ఉన్నారని గమనించాలి. బాల కార్మిక వ్యవస్థ ముఖ్య దుష్ఫలితాల్లో బాలికల లైంగిక వేదింపులు, చర్మ/ఊపిరితిత్తుల/దృష్టి సంబంధ వ్యాధులు, విద్యకు దూరం కావడం, శరీరక మానసిక ఎదుగుదల మందగించడం, అసంఘటిత కార్మికుడిగా బతుకు భారం కావడం లాంటివి వస్తాయి. 5 – 14 లోపు వయస్సు కలిగిన బాలల్ని పనిలో వినియోగించడం చట్టపరంగా నేరంగా చూడబడుతుంది. కౌమారదశలో 14 – 18 ఏండ్ల లోపు యువతను పరిమిత గంటలు సురక్షిత పనులకు మాత్రమే వినియోగించవచ్చని, ప్రమాదకర వాతావరణం మరియు రసాయనాలు లాంటి పరిశ్రమల్లో పనికి వినియోగించవద్దని చట్టం చేరబడింది.

విపత్తుల విజృంభన:

విపత్తుల విజృంభనతో పేదలందరూ నిరుపేదలుగా, ఉద్యోగులు నిరుద్యోగులుగా మారడం చూస్తుండగానే జరిగి పోయింది. ఆర్థిక అభద్రత, కుటుంబ ఆదాయం తగ్గడం, సాంఘీక భద్రత కొరవడడం, పాఠశాలలు లేకపోవడం లాంటి కారణాలతో పేద కుటుంబాల పిల్లలు కార్మికులుగా అవతారమెత్తడం మినహా మరో మార్గం లేకుండా పోయింది. లాక్‌డౌన్‌లు పేదల పాలిట అశనిపాతంగా మారిన విషయం మరిచి పోలేదు. పని లేకపోవడంతో ఆకలి చావులకు ఆస్కారం ఏర్పడింది. విద్యాలయాల మూసివేతతో కనీసం మద్యాహ్న భోజన వసతులకు కూడా దూరం కావడం జరిగి పోయింది.

బాల కార్మిక వ్యవస్థ:

బాలల హక్కులను, స్వేచ్ఛను హరించే బాల కార్మిక వ్యవస్థ అనే దురాచారాన్ని రూపుమాపడానికి 2002 నుంచి ఐరాస, యూనిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తంగా ప్రతి ఏట 12 జూన్ రోజున 'ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం' పాటించుట ఆనవాయితీగా మారింది. ఐరాస తీర్మాణం ప్రకారం 2021 ఏడాదిని 'అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సంవత్సరం'గా కూడా జరుపుకోవడం చూసాం. ఐరాస రూపొందించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2025 నాటికి బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని సంకల్పించి తగు కార్యాచరణను అమలు పరుస్తున్నారు. ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లోనే 90 శాతం బాల కార్మికులు ఉన్నారని అర్థం అవుతున్నది. ఆఫ్రికాలో 72 మిలియన్లు (20 శాతం), ఆసియా–పసిఫిక్‌లో 62 మిలియన్లు (7 శాతం), అమెరికాలో 11 మిలియన్లు (5 శాతం), యూరప్–సెంట్రల్ ఆసియాలో 1 మిలియన్ (4 శాతం) మరియు అరబ్ ప్రాంతంలో 3 శాతం బాల కార్మికులు ఉన్నారని అంచన. సహజంగానే పేద ఆర్థికంగా వెనకబడిన దేశాల్లో చిన్నారి చేతులకు కార్మిక సంకెళ్ళు పడుతున్నాయి. పేద, మధ్య ఆదాయ దేశాల్లో 9 శాతం, ఉన్నత మధ్య తరగతి–ధనిక దేశాల్లో 7 శాతం బాల కార్మికులు ఉన్నారు. 5–17 ఏండ్ల లోపు వయస్సు ఉన్న 73 మిలియన్ల బాలలు ప్రమాదకర విషవలయంలో మగ్గుతున్నారు. బాల కార్మికుల్లో 5–11 ఏండ్ల వారు 48 శాతం, 12–14 ఏండ్ల వారు 28 శాతం, 15–17 లోపు వారు 24 శాతం ఉన్నారు. బాల కార్మికులు ముఖ్యంగా 71 శాతం వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాల్లోనే పని చేస్తున్నారని, 17 శాతం సేవారంగంలో, 12 శాతం పారిశ్రామికరంగంలో గడుపుతున్నారని తేలింది. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం–2023 నినాదంగా "వీక్ ఆఫ్ ఆక్షన్ అగెనెస్ట్ చైల్డ్ లేబర్" అనే అంశాన్ని తీసుకున్నారు.

అమానవీయ పనులు:

విపత్తులతో నిరుపేద కుటుంబాలకు చెందిన అభాగ్య బాలలు అక్రమ రవాణ అమ్మాయిలు, బలవంతపు కార్మిక సంకెళ్ళు, పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకొని లొంగదీసుకోవడం లాంటి అనాచారాలకు లోనయ్యారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం వేదికగా వారం రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టారు. ఇటుక బట్టీలు, మట్టి తట్టలు, బాణసంచా తయారీలు, వ్యవసాయ కూలీలు, గృహ సంబంధ పనులు, వెట్టి చాకిరీలు, శ్రమ దోపిడి, అమానవీయ చర్యలు, వలసలు, గృహ వసతి లేమి లాంటి ప్రమాదకర పనుల్లో చిన్నారుల బతుకులు చితికి పోవడం అమానవీయం. దీనిని గమనించి ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, కార్మిక సంఘాలు, పౌర సమాజం సమన్వయంతో నడుంబిగించి బాలలకు వేసిన కార్మిక సంకెళ్ళను నిర్దయగా తొలగించే ముమ్మర ప్రయత్నాలు చేయాలి. బాలల్ని శారీరక, మానసిక, సాంఘీక, మానవీయ కోణంలో ఎదిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలి. నేటి బాలలైన రేపటి పౌరులకు స్వేచ్ఛ, హక్కులను కల్పిద్దాం.

– డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నకిలీ స్వామిజీ గుట్టురట్టు.. చితకబాదిన మహిళలు..

వరంగల్, జూన్ 10: డివిజన్ కేంద్రంలో రెక్కీ నిర్వహించి నకిలీ స్వామిజీని మహిళలు పట్టుకొని చితకబాది పోలీస్ స్టేషన్ కు తరలించిన సంఘటన శనివారం బస్టాండ్ ప్రాంతంలో చోటు చేసుకుంది. బాధిత మహిళ తరపున నకిలీ స్వామిని పట్టుకున్న మహిళలు మాటాడుతూ.. క్షుద్ర పూజల పేరుతో ఓ మహిళను లోబరుచుకొని నగ్న వీడియోలు, ఫోటోలు తీసి వేధింపులకు గురిచేసినట్లు వెల్లడించారు. హైద రాబాద్ కు చెందిన ఓ మహిళ తన ఆరోగ్య పరిస్థితి బాగోలేక స్వామిజీని ఆశ్రయించడంతో ఇదే అదునుగా భావించిన స్వామిజీ మహిళను తాయత్తులతో కట్టి లోబరుచుకొని డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో నకిలీ స్వామిజీ గురించి బాధిత మహిళ హైదరాబాద్ లోని మహిళా సంఘాలను ఆశ్రయించినదని తెలిపారు. గత రెండు నెలలుగా లోబర్చుకొని ఆమె నగ్న వీడియోలు, ఫోటోలు ఉన్నాయని బెదిరిస్తూ డబ్బు లు వసూల్ చేశాడని ఆమె ఆవేదన వ్యక్తం చేయడంతో డివిజన్ కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో స్వామిజీని మహిళా సంఘాలు చితకబాదారు. అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో నకిలీ స్వామిజీని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనకు సంబం ధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

నెల్లూరు జిల్లాలో పట్టుబడిన 10కిలోల బంగారం

అమరావతి, జూన్ 10:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో భారీగా బంగారం పట్టుబడింది. జిల్లాలోని వెంకటాచలంలో పది కిలోల బంగారంను డీఆర్డీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టోల్ ప్లాజా మాటువేసిన అధికారులు బంగారంను తరలిస్తున్న వారిని పట్టుకుని 10కిలోల బంగారంను స్వాధీనం చేసుకున్నారు. బంగారం తరలింపు వెనుక హైదరాబాద్ కు చెందిన వ్యాపారులు ఉన్నట్లు సమాచారం. బంగారం తరలిస్తూ దొరికిపోయిన ఇద్దరిని డీఆర్డీఐ అధికారులు ప్రశ్నిస్తున్నారు.

హెలికాప్టర్ రైడ్ ద్వారా.. తిరుమల అందాలు వీక్షణ

తిరుపతి, జూన్ 10:తిరుమల అందాలను వీక్షించేందుకు ఏరో డాన్ అనే సంస్థ హెలికాప్టర్ రైడ్ ని ఏర్పాటు చేసింది. ఈ నెల 16 నుంచి 19 వరకు ట్రయల్స్ నిర్వహించనున్నారు. టికెట్ బుకింగ్ లు శనివారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. కాగా ఆసక్తి ఉన్నవారు ఈ హెలికాప్టర్ లో తిరుపతి, పరిసర ప్రాంతాల అందాలను గగనతలం నుంచి వీక్షించవచ్చు. అందుకోసం ఒక్కొక్కరు రూ.6 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ జాయ్ రైడ్ 8 నిమిషాలు ఉంటుంది.

ఈ రైడ్ కోసం 6 సీట్ల సామర్థ్యం ఉన్న హెలికాప్టర్ ను వినియోగించనున్నారు. పైలెట్ తో పాటు మరో ఐదుగురు పర్యాటకులు దీంట్లో ప్రయాణించవచ్చు. రైడ్ లో భాగంగా తిరుపతి నుంచి చంద్రగిరి కోట వరకు తీసుకెళ్లి, తిరిగి తిరుపతి తీసుకువస్తారు. గంటకు 6 ట్రిప్పులు వేసేలా ఏరో డాన్ సంస్థ ప్రణాళికలు రూపొందించింది. శ్రీవారి భక్తులే కాకుండా, తిరుపతి వాసులు కూడా ఈ హెలికాప్టర్ రైడ్ ను ఆస్వాదించవచ్చని ఏరో డాన్ సంస్థ వెల్లడించింది. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకు నిత్యం వేలమంది భక్తులు వస్తుంటారు. వారిలో కొందరు తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం తిరుపతి చుట్టుపక్కల ఉన్న ఆలయాలను, వివిధ పర్యాటక ప్రదేశాలను కూడా దర్శిస్తుంటారు. ఇలా తిరుమల వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏరో డాన్ అనే సంస్థ హెలికాప్టర్ రైడ్ ఏర్పాటు చేయడం విశేషం.

కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది సీఎం కేసీఆర్.. ఎమ్మెల్యే చందర్

పెద్దపల్లి, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి): సింగరేణి కార్మికుల వారసత్వపు ఉద్యోగాలను పునరుద్ధరించి కార్మికుల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని రామగుండం ఎమ్మెల్యే చందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రగతి యాత్రలో శనివారం ఆర్జీ–1 పరిధిలోని 1వ బొగ్గు గనిలో ఎమ్మెల్యే చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గని కార్మికులను ఆయన ఆప్యాయతగా పలకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో సింగరేణి కార్మికులు భాగస్వాములు కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 1996లో టిడిపి హయాంలో వారసత్వపు హక్కు కోల్పోయామని, పునరుద్ధరించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నవిస్తే తమతో వీలు కాదంటూ చేతులెత్తేసారని ఆయన అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతంలో ఏ మేరకు అభివృద్ధి సంక్షేమం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల స్థితిగతులు మారాలంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ 2001లో బిఆర్ఎస్ పార్టీని స్థాపించి ఉద్యమాలతో, పోరాటాలతో, ఆత్మ బలిదానాలతో, సకల జనుల సహకారంతో సాధించుకున్నామన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగం పునరుద్ధరణ జరిగి, 16 వేలమంది యువత కార్మికులుగా రూపుదాల్చారని అన్నారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, తన వంతు బాధ్యతగా, సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు వెంకట్రావు, దామోదర్, సుంకరి నారాయణ, శంకర్, పుట్ట రమేష్, శేషగిరి, వెంకటి, బాలయ్య, మంద రమేష్, వెంకటేశ్వర్లు, శ్రావన్, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ వేణుగోపాల్, రవి, మారుతి, జేవి రాజు, సంజీవ్, వాసు, రమేష్, రామకృష్ణ, ఓదెలు, చిలుముల నాగరాజు, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పత్తి మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం.. రూ.1.25కోట్ల ఆస్తి నష్టం

ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలోని ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంతో మార్కెట్‌లో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. మార్కెట్‌లో ఏర్పడిన మంటలు.. అక్కడున్న పత్తి బస్తాలకు అంటుకున్నాయి. ఈ అగ్నికీలల్లో సుమారు 1600 పత్తి బస్తాలు అగ్నికి కాలి బూడిదయ్యాయి. ఎక్కువ మొత్తంలో పత్తి బస్తాలకు మంటలు అంటుకోవడంతో.. ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగ అలుముకుంది. మార్కెట్‌లో ఉన్న రైతులు, వ్యాపారులు, కూలీలు ప్రాణ భయంతో పరుగులు తీశారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి చేరుకొని మూడు అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపు చేస్తున్నారు. ప్రమాదంలో సుమారు రూ. 1.25 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

సౌదీ అరేబియా యువరాజు మరియు ప్రధానితో టెలిఫోన్‌లో మాట్లాడిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జూన్ 10:సౌదీ అరేబియా యువరాజు మరియు ప్రధాని శ్రీ మొహమ్మద్ బిన్ సల్ మాన్ బిన్ అబ్దుల్ అజీజ్ అల్ సౌద్ తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న టెలిఫోన్ లో మాట్లాడారు. నేత లు ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన పలు అంశాల ను సమీక్షించారు. అంతేకాక, పరస్పర హితం ముడిపడినటువంటి అనేక బహుపాక్షిక అంశాలను మరియు ప్రపంచ అంశాల పై వారి వారి అభిప్రాయాల ను కూడా ఒకరి దృష్టి కి మరొకరు తీసుకు వచ్చారు.

2023 వ సంవత్సరం ఏప్రిల్ లో సూడాన్ నుండి జెద్దా మీదు గా భారతదేశ పౌరుల ను స్వదేశానికి తిరిగి తీసుకు వచ్చే సందర్భం లో సౌదీ అరేబియా అందించిన గొప్ప సమర్థన కు గాను యువరాజు శ్రీ మొహమ్మద్ బిన్ సల్ మాన్ కు ధన్యవాదాల ను ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు. త్వరలో ఆరంభం కానున్న హజ్ యాత్ర కు గాను ప్రధాన మంత్రి తన శుభాకాంక్షల ను కూడా వ్యక్తం చేశారు.

జి20 కి ప్రస్తుతం భారతదేశం అధ్యక్ష స్థానం లో ఉంటూ తన వంతు గా చేపడుతున్న కార్యక్రమాల కు యువరాజు శ్రీ మొహమ్మద్ బిన్ సల్ మాన్ పూర్ణ సమర్థన ను తెలియ శారు. తాను భారతదేశాన్ని సందర్శించడం కోసం ఆశపడుతున్నట్లు చెప్పారు. పరస్పరం సంప్రదింపు లు జరుపుకొంటూ ఉండాలనే విషయం లో ఇద్దరు నేత లు సమ్మతి ని వ్యక్తం చేశారు.

9 సంవత్సరాలలో 332% అమ్మకాల వృద్ధిని నమోదు చేసి చరిత్ర సృష్టించిన కేవీఐసీ

న్యూఢిల్లీ, జూన్ 10: శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్'ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడం ద్వారా ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కేవీఐసీ) బలమైన భారతదేశ సంతృప్తికరమైన చిత్రాన్ని ప్రపంచం ముందు ఉంచింది. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఉత్పత్తుల టర్నోవర్ రూ.1.34 లక్షల కోట్లు దాటింది. గత 9 ఆర్థిక సంవత్సరాల్లో గ్రామీణ ప్రాంతాల్లోని కళాకారులు తయారు చేసిన స్వదేశీ ఖాదీ ఉత్పత్తుల అమ్మకాల్లో అనూహ్యంగా 332 శాతం వృద్ధి నమోదైంది. 2013–14 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల టర్నోవర్ రూ.31,154 కోట్లు కాగా, 2022–23 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.1,34,630 కోట్లకు పెరిగింది. ఇది ఇప్పటివరకు సాధించిన అత్యుత్తమ విజయం. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో 9,54,899 కొత్త ఉద్యోగాలను సృష్టించడం ద్వారా కేవీఐసీ కొత్త మైలురాయిని నెలకొల్పింది.

మహాత్మా గాంధీ నిజమైన స్ఫూర్తికి, గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'బ్రాండ్ శక్తి'తో పాటు దేశంలోని మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న కళాకారుల అవిశ్రాంత కృషికి ఈ విజయం తాలూకు ఘనత చెందుతుందని కేవీఐసీ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ అన్నారు. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశవిదేశాల్లోని ప్రతి వేదికపై ఖాదీని ప్రోత్సహించారని, దీని వల్ల ఖాదీ ప్రజాదరణలో కొత్త శిఖరాన్ని చేరుకుందని ఆయన పేర్కొన్నారు. నేడు ఖాదీ ఉత్పత్తులు ప్రపంచంలో అత్యంత విశ్వసనీయమైన బ్రాండ్లలో ఒకటిగా లెక్కించబడుతున్నాయని ఆయన అన్నారు.

2013–14 నుంచి 2022–23 ఆర్థిక సంవత్సరంలో కేవీఐ ఉత్పత్తుల ఉత్పత్తిలో 268 శాతం వృద్ధి నమోదు కాగా, అమ్మకాలు 332 శాతానికి చేరుకుని అన్ని రికార్డులను బద్దలు కొట్టాయి. 'మేకిన్ ఇండియా', 'వోకల్ ఫర్ లోకల్', 'స్వదేశీ ఉత్పత్తుల'పై దేశ ప్రజల విశ్వాసం పెరిగిందనడానికి ఇదే నిదర్శనం.

కేంద్రంలోని 'మోదీ ప్రభుత్వం' తొమ్మిదేళ్ల పాలనలో కేవీఐసీ కృషితో 'స్వావలంబన తో సమృద్ధి' పేరిట తొమ్మిది రికార్డులు నెలకొల్పి ఖాదీకి కొత్త జీవం పోశాయి.

కేవీఐసీ ఉత్పత్తుల ఉత్పత్తిలో అసాధారణ వృద్ధి – 2013–14 ఆర్థిక సంవత్సరంలో కేవీఐ ఉత్పత్తుల ఉత్పత్తి రూ.26,109 కోట్లు కాగా, 2022–23 ఆర్థిక సంవత్సరంలో 268 శాతం వృద్ధితో రూ.95,957 కోట్లకు చేరుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో కేవీఐసీ అద్భుతంగా పనిచేసిందనడానికి ఈ ఉత్పత్తి గణాంకాలే నిదర్శనం.

కేవీఐ ఉత్పత్తుల విక్రయాల్లో భారీ పెరుగుదల – గత 9 ఆర్థిక సంవత్సరాల్లో, అమ్మకాల పరంగా కేవీఐ ఉత్పత్తులు ప్రతి సంవత్సరం కొత్త రికార్డులను సృష్టించాయి. 2013–14 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాలు రూ.31,154 కోట్లు కాగా, అనూహ్యంగా 332 శాతం వృద్ధితో 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.1,34,630 కోట్లకు చేరుకున్నాయి.

ఖాదీ వస్త్రాల ఉత్పత్తిలో కొత్త రికార్డు – గత తొమ్మిదేళ్లలో ఖాదీ వస్త్రాల ఉత్పత్తిలో సాటిలేని వృద్ధి నమోదైంది. 2013–14 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ వస్త్రాల ఉత్పత్తి రూ.811 కోట్లు కాగా, 260 శాతం వృద్ధితో 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.2916 కోట్లకు చేరుకుంది. ఇది ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన.

ఖాదీ వస్త్ర విక్రయాలు కూడా కొత్త చరిత్ర సృష్టించాయి ? గత 9 ఆర్థిక సంవత్సరాల్లో ఖాదీ వస్త్రాలకు డిమాండ్ వేగంగా పెరిగింది. 2013–14 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.1081 కోట్లు మాత్రమే అమ్మకాలు జరగ్గా, 2022–23 ఆర్థిక సంవత్సరంలో అది 450 శాతం పెరిగి రూ.5943 కోట్లకు చేరుకుంది. కొవిడ్ –19 తర్వాత ప్రపంచవ్యాప్తంగా సేంద్రియ దుస్తులకు డిమాండ్ పెరిగింది. ఈ కారణంగా ఖాదీ వస్త్రాలకు డిమాండ్ వేగంగా పెరిగింది. దీనితో పాటు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతి వేదికపై ఖాదీని ప్రోత్సహించడం కూడా ఖాదీ వస్త్రాల అమ్మకాలను పెంచడంలో భారీ ప్రభావాన్ని చూపింది.

కొత్త ఉపాధి కల్పన, సంచిత ఉపాధి కల్పన (క్యుములేటివ్ ఎంప్లాయిమెంట్ జనరేషన్) లో కొత్త రికార్డు – గ్రామీణ ప్రాంతాల్లో గరిష్ట ఉపాధి అవకాశాలు కల్పించడమే కేవీఐసీ ప్రధాన లక్ష్యం. గత తొమ్మిదేళ్లలో ఈ రంగాల్లో కూడా కేవీఐసీ రికార్డు సృష్టించింది. 2013–14 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉపాధి 1,30,38,444 ఉండగా, 36 శాతం పెరుగుదలతో 2022–23 నాటికి 177,16,288కి చేరింది. అదేవిధంగా 2013–14 ఆర్థిక సంవత్సరంలో 5,62,521 కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించగా, 2022–23 ఆర్థిక సంవత్సరంలో 70% పెరుగుదలతో మొత్తం 9,54,899 ఉపాధి అవకాశాలను సృష్టించింది.

ఖాదీ కళాకారులకు రికార్డు స్థాయిలో వేతనాలు పెంపు – ఖాదీ రంగంతో సంబంధం ఉన్న ఖాదీ కళాకారులు కూడా ఖాదీ వస్త్రాల ఉత్పత్తిని, అమ్మకాలను పెంచడం వల్ల ప్రయోజనం పొందుతున్నారు. 2013–14 ఆర్థిక సంవత్సరం నుంచి వీరి వేతనాలు 150 శాతానికి పైగా పెరిగాయి. 2023 ఏప్రిల్ 1 నుంచి ఖాదీ కళాకారుల వేతనాలు 33 శాతానికి పైగా పెరిగాయి.

న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ లో ఉన్న 'ఖాదీ భవన్ ' కొత్త రికార్డు – అక్టోబర్ 2, 2022 న, న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ లో కేవీఐసీ ఫ్లాగ్‌షిప్ (ప్రధాన విక్రయం) 'ఖాదీ భవన్' అమ్మకాలు ఆల్ టైమ్ రికార్డులను బద్దలు కొట్టాయి. ప్రధాని విజ్ఞప్తి మేరకు ఖాదీ ప్రియులు ఒక్కరోజులోనే రూ.1.34 కోట్ల విలువైన కేవీఐ ఉత్పత్తులను కొనుగోలు చేసి తొలిసారిగా సరికొత్త రికార్డు సృష్టించారు.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ)ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' రూపకల్పన – ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వదేశీ ప్రచారం తో దేశంలోని యువతను భాగస్వామ్యం చేయడంలో పీఎంఈజీపీ కొత్త రికార్డు ను నెలకొల్పింది. 'ఉద్యోగార్థిగా కాకుండా ఉద్యోగ ప్రదాతగా మారాలి' అనే ప్రధాని మోదీ కలను ఈ పథకం నెరవేరుస్తుంది. 2008–09 నుంచి 2022–23 వరకు మొత్తం రూ.21,870.18 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీ పంపిణీతో ఈ ఆర్థిక సంవత్సరంలో 8.69 లక్షల కొత్త ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం 73.67 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. అంతే కాదు 80 శాతానికి పైగా యూనిట్లు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు కాగా, అందులో 50 శాతానికి పైగా యూనిట్లు ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తల ఆధీనంలో ఉన్నాయి. అలాగే, ఆకాంక్షిత జిల్లాల్లో 14 శాతానికి పైగా యూనిట్లను ఏర్పాటు చేశారు. 2022–23లో 85167 యూనిట్ల ద్వారా 9.37 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు.

ఆంజనేయ స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం..



ఆదిలాబాద్, జూన్ 10:మండలంలోని లింబ(కే) గ్రామంలో జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయ పునర్నిర్మాణ, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముధోల్ భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ పవార్ రామారావు పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనుసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ వారు, గ్రామస్తులు ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించడం జరిగింది. వీరితోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కుంటాల మండల ఎంపీపీ గజ్జారం, వైస్ ఎంపీపీ నవీన్, ఓల మాజీ సర్పంచ్ గజ్జరం, లింబా(బి) మాజీ సర్పంచ్ అశోక్, మాజీ సర్పంచ్ దేవిదాస్ పటేల్, వెంగల్ రావు, రమణారావు, అశోక్ లడ్డ, గిరి రాజ్, పల్సీ రాజన్న, డాక్టర్ అశోక్, బాజిరెడ్డి, మల్లేష్, విట్టల్, శంకర్, సాయన్న ఆది రాజన్న, మేల్ల సాయి, శ్రీనివాస్, సాయి కుమార్, నరేష్, మల్లారెడ్డి, గంగాధర్ పటేల్, విజయ్, వినోద్ రెడ్డి, గంగయ్య, ఆల్ల భోజన్న, సూర్యాపూర్ రాజన్న, దేవిదాస్, మల్లేష్,దాసరి సాయన్న తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమానికి వాహనం కోసం.. భిక్షాటన చేసిన రామ్ లక్ష్మణ్ మాస్టర్స్

అమరావతి, జూన్ 10:చీరాల దండుబాటలోని కోటయ్య వృద్ధాశ్రవాన్ని సందర్శించారు ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్..ఈ మేరకు వారు రూ. 40 వేలకుపైగా పోగు చేశారు. ఈ మొత్తాన్ని బాపట్ల జిల్లా చీరాలలోని దండుబాటలో ఉన్న కోటయ్య వృద్ధాశ్రమానికి ఇచ్చారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులను ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమానికి వాహనం లేదన్న విషయాన్ని తెలుసుకున్న రామ్‌లక్ష్మణ్‌లు వాహనం కొనుగోలుకు అవసరమైన డబ్బుల కోసం పట్టణం లోని పలు ప్రాంతాల్లో జోలెపట్టి భిక్షాటన చేశారు. ముంతావారి కూడలి, బెస్తపాలెం, కూరగాయల మార్కెట్ తదితర కూడళ్లలో భిక్షాటన చేశారు. దానికి వారు కొంత వేసుకుని మొత్తం రూ. 43,789 ఆశ్రమానికి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనచుట్టూ ఎంతోమంది పేదలు, వృద్ధులు ఉన్నారని, వారికి సాయం అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర వాణిజ్యం & పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, జూన్ 10:కేంద్ర వాణిజ్యం & పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్, రేపు ఢిల్లీలో జరగనున్న 'ఫెడరేషన్ ఆఫ్ ఫ్రైట్ ఫార్వర్డర్స్ అసోసియేషన్స్ ఇన్ ఇండియా' (ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ) వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగిస్తారు.

కేంద్ర ప్రత్యక్ష పన్నులు & కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) చైర్మన్ శ్రీ వివేక్ జోహ్రీ కీలక ఉపన్యాసం ఇస్తారు. 'ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫ్రైట్ ఫార్వర్డర్స్ అసోసియేషన్స్' అధ్యక్షుడు (ఎఫ్ఐఏటీఏ) ఇవాన్ పెట్రోవ్; ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్స్ (ఐఎఫ్‌సీబీఏ) మేనేజింగ్ డైరెక్టర్ & జపాన్ కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెయిజి ఒకాఫుజి, డీపీ వరల్డ్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మైక్ భాస్కరన్ ఈ కార్యక్రమంలో ప్యానలిస్ట్‌లుగా పాల్గొంటారు.

ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ 60 సంవత్సరాల ప్రయాణం గురించి ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ శంకర్ షిండే మాట్లాడుతూ, ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ గొప్ప చరిత్రగా అభివర్ణించారు. ఇది నదీర్ఘ ప్రయాణమని చెప్పారు. గత వనితీరును గౌరవిస్తూ, భవిష్యత్ అవకాశాలను స్వాగతిస్తూ, వరిశ్రమను పున్నంగా జరుపుకుంటూ దేశ వృద్ధికి ఇది దోహదపడుతోందని వెల్లడించారు.

నెట్‌వర్కింగ్ కోసం ఎఫ్ఐఏటీఏ, ఐఎఫ్‌సీబీఏ వంటి అంతర్జాతీయ వేదికలను అందించడం ద్వారా కస్టమ్స్ మధ్యవర్తులు, లాజిస్టిక్స్ సేవల ప్రదాతలకు సాధికారత కల్పించేందుకు ఫెడరేషన్ తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నదని శ్రీ షిండే వెల్లడించారు. ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ శిక్షణ సంస్థ 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రైట్ ఫార్వర్డర్స్' (ఐఐఎఫ్ఎఫ్) ద్వారా నిరంతర శిక్షణ కార్యక్రమాలతో, లాజిస్టిక్స్ కార్యాచరణ నైపుణ్యాల వృద్ధి ప్రయత్నాన్ని గుర్తు చేసుకుంటూ దాని ప్రయత్నాలను కలుగుతోందని స్పష్టం చేశారు. 60 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణంలో ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐతో కలిసి నడిచిన సభ్యులు, వాటాదార్లు, ప్రభుత్వ సంస్థలకు శ్రీ షిండే కృతజ్ఞతలు తెలిపారు.

ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ అనేది భారతదేశంలోని కస్టమ్స్ మధ్యవర్తుల జాతీయ అత్యున్నత సంస్థ. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కస్టమ్స్ మధ్యవర్తులు, లాజిస్టిక్స్ సేవల ప్రదాతల కోసం ఎగ్జిమ్ వాణిజ్య ప్రయోజనాలను రక్షించడానికి, ప్రోత్సహించే లక్ష్యంతో 1962లో ఈ సంస్థను స్థాపించారు.

ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ 60 సంవత్సరాల ప్రయాణం, ఎగ్జిమ్ వాణిజ్యంలో చేసిన సేవ, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో దాని ప్రయత్నాన్ని గుర్తు చేసుకుంటూ వజ్రోత్సవ వేడుకలను ఆ సంస్థ జరుపుకుంటుంది. ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ ఈసీ సభ్యులు (కస్టమ్స్ మధ్యవర్తులు/ ఫ్రైట్ ఫార్వర్డర్స్), ప్రభుత్వ అధికారులు, దేశవ్యాప్తంగా ఉన్న లాజిస్టిక్స్ వర్గాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో, ఎగ్జిమ్ వాణిజ్యానికి ప్రయోజనం చేకూర్చే ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ వజ్రోత్సవ సావనీర్, కాఫీ టేబుల్ బుక్, ఇ-బిల్ ఆఫ్ లాడింగ్‌ను కూడా ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమ నేపథ్య అంశం "సరిహద్దులు చెరిపేస్తున్న ఎఫ్ఎఫ్ఎఫ్ఏఐ".

లిఫ్ట్‌లో ఇరుక్కున్న మంత్రి గారు.. కంగారులో అధికారులు..

అమరావతి, జూన్ 10:ఏపీ మంత్రి విడదల రజినికి పెను ప్రమాదం తప్పింది. శనివారం విశాఖలో ఆమె పర్యటించారు. ఈ క్రమంలో ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్ లో జర్నలిస్టుల కోసం వైద్య పరీక్షలు ఆమె ప్రారంభించారు. ఈ తరుణం లోనే మంత్రి విడదల రజనీ లిఫ్ట్‌లో చిక్కుకున్నారు. దీంతో అధికారులు కంగారు పడ్డారు. రజనీతో పాటు ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, తదితరులు కూడా లిఫ్ట్ లో చిక్కుకున్నారు. ఓవర్ లోడ్ కావడంతో కొద్ది నిమిషాల పాటు లిఫ్ట్ నిలిచిపోయింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది కీ ద్వారా లిఫ్టును ఓపెన్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

పేషెంట్ డిశ్చార్జ్ అయితే నాకు పండగే.. బాలకృష్ణ

హైదరాబాద్, జూన్ 10:హైదరాబాద్‌లోని బసవతారకం ఆస్పత్రిలో జన్మదిన వేడుకల్ని నిర్వహించారు. హీరో బాలకృష్ణ ఈ కార్యక్రమంలో భారీ కేక్ ను కట్ చేశారు. చిన్నారులకు కేక్ తినిపించి.. కానుకల్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆసుపత్రి నుంచి ఒక రోగి డిశ్చార్జ్ అయ్యి వెళ్తుంటే.. తనకు పండుగలా ఉంటుందన్నారు బాలయ్య. మన ఆలోచనలకు మన శరీరాన్ని బానిసగా చేసుకుంటే.. వయసుతో సంబంధం లేకుండా సమాజానికి సేవ చేయవచ్చని సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. మన జీవితానికి మనమే నిర్దేశకులమని చెప్పారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి చైర్మన్‌గా ఉండటం తన పూర్వజన్మ సుకృతమని చెప్పారు. దేశంలో రెండో బెస్ట్ క్యాన్సర్ ఆసుపత్రిగా ఓ సర్వేలో నిలిచిందని అన్నారు.

జూన్ 10 చరిత్రలో నిలిచిపోతుంది : మంత్రి గంగుల

కరీంనగర్, జూన్ 10: నేటికి 62లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. జూన్ 10వ తేదీ చరిత్రలో నిలిచిపోతుందని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు, రైతుబంధు సాయం, 24 గంటల కరెంటుతో దిగుబడి భారీగా పెరిగిందన్నారు. తొలిసారిగా 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. 2022 జూన్ 10 నాటికన్నా 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు 9.50లక్షల మంది రైతుల నుంచి ధాన్యాన్ని అమ్ముకున్నారని, రూ.12,450 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు.

తొలుత తెలంగాణవ్యాప్తంగా 7,192 ధాన్యం కేంద్రాలను ప్రారంభిస్తామని ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ.. 7,034 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గతంలో 4,135 కేంద్రాలు మాత్రమే ఉండేవని, ఇప్పటివరకు రూ.6కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. మిగతా డబ్బులను సైతం ఈ నెల 15లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. గొప్ప పంటను కొనుగోలు చేసి ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకున్నామన్న గంగుల.. ఈ నెల 16 వరకు కొనుగోలు కేంద్రాలను మూసివేయనున్నట్లు తెలిపారు. రూ.72 కోట్లతో నిర్మించనున్న ఈ ఫౌంటెన్ టెండర్లు పూర్తయి పనులు ప్రారంభమయ్యే దశలో ఉన్నాయన్నారు. ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణాన్ని తీర్చుకునేందుకు మంచి పరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామన్న మంత్రి.. రాజకీయ విమర్శలను పట్టించుకోమన్నారు.

గొప్ప నగరంగా అవతరించిందని, అభివృద్ధి మీ కళ్లకే కనిపిస్తుందన్నారు. గణేశ్‌నగర్ బైపాస్ రోడ్డును గత 50 సంవత్సరాలుగా ఎవరు పట్టించుకోలేదని, ఇప్పుడు సుందరంగా తీర్చిదిద్దామన్నారు. సివిల్ ఇంజినీర్‌గా ఎమ్మెల్యేగా కరీంనగర్ ప్రజలకు గొప్ప నగరాన్ని అందించాలని కృషి చేస్తున్నానన్నారు. కరీంనగర్ బ్రహ్మోత్సవాలు, కళోత్సవాలు, చిత్రోత్సవాలకు వేదికగా మారిందన్నారు. సౌత్ ఇండియాలోనే తొలి కేబుల్ బ్రిడ్జిని ఈ నెల 21న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈ కేబుల్ బ్రిడ్జి దుర్గం చెరువు కన్నా అద్భుతంగా ఉంటుందని, కేబుల్ బ్రిడ్జిలో 10/30 ఐడియా (క్రిష్ణ) ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయని చెప్పారు. అదేరోజు సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించుకుంటామన్నారు. ఊహకు అందని విధంగా మానేరు రివర్ ఫ్రంట్‌ను నిర్మిస్తున్నామని, ఆగస్టు 15న మొదటి దశ ఎంటర్‌ఎన్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. అదేరోజు ప్రవచంలోనే మొదటిదైన ఫౌంటెన్లను ప్రారంభిస్తామన్నారు.

స్వయంపాలనలో కరీంనగర్

నేటి నుంచి వేణుగోపాలస్వామి వారి మహా కుంభాభిషేక మహోత్సవాలు

-13.5 కోట్ల వ్యయంతో వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్ధరణ
-ఐదు సంవత్సరాలు పాటు సాగిన ఆలయ నిర్మాణ పనులు
-2017 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం శంకుస్థాపన ప్రస్తుత ప్రభుత్వంలో ఆలయం పనులు పూర్తి
-ఏడంతస్తుల రాజగోపురంతో కళకళలాడుతున్న ఆలయం
--మూడు రోజులపాటు నూతన శిలా విగ్రహ జీవ ధ్వజ ప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవాలు
-ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ పాలకమండలి, దేవదాయ ధర్మాదాయ శాఖ
-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి రాక

అమరావతి, జూన్ 10:రాష్ట్రంలోని అతి పురాతన దేవాలయాల్లో కృష్ణపట్నం గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం ఒకటి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉన్న ఈ ఆలయాన్ని ప్రాచీన కాలంలో నిర్మించినట్లు అక్కడి శాసనాలు సాక్ష్యాలుగా ఉన్నాయి. విక్రమ సింహపురి మండలాన్ని పాలించిన మనుమ సిద్ది తండ్రి తిరుకాళత్తి దేవుడు. ఆయనకు చరిత్ర ప్రకారం గండ గోపాలుడు అనే బిరుదు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఉన్న కామాక్షి దేవి సమేత మనుమ సిద్దేశ్వర స్వామి, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాలను వెయ్యి సంవత్సరాల క్రితం నిర్మించినట్లు ఆలయాల్లో ఉన్నటువంటి శిలా శాసనాలు ఆ భాషను బట్టి చెబుతున్నాయి. అప్పట్లో 18 దేశాల ప్రతినిధుల సమావేశమై ఆలయ అభివృద్ధికి ప్రణాళిక తీసుకువచ్చి శాసనాలు ఏర్పాటు చేశారని చరిత్ర సమాచారంగా ఉంది. సముద్ర తీర ప్రాంతం వెంబడి చక్కటి శిల్పకళా వైభవంతో ఈ రెండు ఆలయాలు పునరుద్ధరణ పనులకు పురుడు పోసుకున్నాయి. దేవతలచే ప్రతిష్ఠించబడి శ్రీరామ చంద్ర చేత సేవించబడి మహాకవి శ్రీనాథుని చేత కీర్తింపబడి చోళులు, పల్లవులు వరిపాలనలో అతి వైభవంగా ఖ్యాతి గడించినట్లు తెలుస్తుంది. అలాంటి ఆలయాలను మనుమసిద్ధి మహారాజు క్రీస్తుశకం 12- 13 శతాబ్దాల మధ్య ఈ దేవస్థానాలను పునర్నిర్మాణం చేయాలని శాసనముల ద్వారా తెలియజేసినట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ దేవదాయ ధర్మాదాయ పరిధిలో ఉన్నటువంటి ఈ ఆలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో పునరుద్ధరణ పనులకు ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. ఈ నేపథ్యంలో 2017 సంవత్సరంలో రెండు ఆలయాల పునరుద్ధరణ పనులకు అప్పటి ప్రభుత్వం శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రాథమిక దశ పనులు చేపట్టిన తర్వాత ప్రభుత్వం మారడంతో ప్రస్తుత ప్రభుత్వం ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా చేపట్టింది. తొలుత రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం గావించారు. ఎట్టకేలకు దాదాపుగా ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తి కావడం జరిగింది. సుమారు 13.5 కోట్ల నూతనంగా నిర్మించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సారథ్యంలో కాంట్రాక్టర్ ఈ పనులు పూర్తి చేయడం జరిగింది.

నేటి మహా కుంభాభిషేక మహోత్సవాలు

రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తి కావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నూతన శిలా విగ్రహ జీవధ్వజ ప్రతిష్ఠ మహా కుంభాభిషేకం మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రానైట్ స్టోన్స్ తో నిర్మించబడిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, సీతా లక్ష్మణ సమేత కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి, మహాలక్ష్మి అమ్మవారు శిలా విగ్రహాలు ప్రతిష్ఠించబడతాయి. అదేవిధంగా ఏడు అంతస్తుల రాజగోపురం, పాకశాల, యాగశాల, మండపములు, విశాలమైన ప్రాకారము, గ్రానైట్ ఫ్లోరింగ్, కార్యాలయ భవనములు ఇక్కడ నిర్మించి ఉండగా ప్రారంభోత్సవం చేస్తారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో 35 మంది అర్చకులు పూజా కార్యక్రమాలు చేస్తారు. మొదటి రోజు తీర్థప్రసాద గోష్టి, వేద పారాయణ, సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా పూజా కార్యక్రమాలు జరుగుతాయి. రెండో రోజు వేద పారాయణం, కార్యక్రమాలు, మూడోరోజు శిలా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం, వేణుగోపాల స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం, ఆదాని కృష్ణపట్నం పోర్ట్ వారిచే అన్నదానం, గ్రామోత్సవం తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా ఈ కుంభాభిషేక మహోత్సవాలకు విచ్చేసిన భక్తులకు తాగునీరు వసతులు ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వెట్టి విష్ణువర్ధన్ రెడ్డి కుంభాభిషేకం విజ్ఞప్తులు ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోటూరు జనార్దన్ రెడ్డి, ఆలయ పాలకమండలి చైర్మన్ పెద్దపాటి ఉదయ సర్పంచ్ వర్మ, తదితరులు సుబ్బయ్య, దర్శకర్తలు సంయుక్తంగా ఏర్పాట్లను మెట్టకు తెలియజేసినారు.

గడపగడపకు సంక్షేమ పథకాలు

ఆదిలాబాద్, జూన్ 10: స్వరాష్ట్రంలో గడపగడపకు సంక్షేమం, ప్రతి కుటుంబంలో వెలకట్టలేని సంతోషం అని సర్పంచ్ గాడ్గే మీనాక్షి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దివ్యాంగులకు 1000 పెన్షన్ పెంచినందుకు ముఖరా కె గ్రామంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ తెలంగాణలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు, లబ్ధిదారుడు లేని కుటుంబం లేదన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా పింఛన్లు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, జీవితాంతం ముఖ్యమంత్రి కె రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాడ్గే సుభాష్, ఉప సర్పంచ్ వర్మ, తదితరులు, మహిళ ఆసరా లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణ అగ్రగామి

హైదరాబాద్, జూన్ 10: రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం సంక్షేమ సంబరాల కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, నీటి పారుదల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రకాశ్, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌తో కలిసి మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలందరూ సుఖసంతోషంతో ఉన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అర్హులైన నిరుపేదలందరికి ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, రైతుబంధు, రైతుబీమా, బీసీ కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

తెలంగాణ రాక ముందు మంచినీటి కోసం ఎంతో గోస పడ్డామని ఇప్పుడు కృష్ణా, గోదావరి జలాలను ఇంటింటికీ ప్రతి నిత్యం నల్లా ద్వారా చేస్తూ ఆడబిడ్డలకు ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ ద్వారా నీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు.

మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడిన మహిళలకు ఇప్పుడు మంచినీటి సమస్య లేకుండా పోయిందన్నారు.

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలకంటే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు నీటి పారుదల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ ప్రకాశ్ అన్నారు.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణ ప్రజల బంగారు తెలంగాణగా మారిందన్నారు. పుట్టిన బిడ్డనుంచి పండు ముసలి వరకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్‌కు ప్రజలందరూ మద్దతు పలకాలన్నారు.

కాగా, సంక్షేమ సంబరాల్లో భాగంగా ఐదు వందల మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ, బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, రెండో విడత గొర్రెల పంపిణీ, ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.

సంక్షేమ పథకాలతో పేదలందరికీ భరోసా-మాధవరం కృష్ణారావు

హైదరాబాద్, జూన్ 10:ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో పేదలందరికి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించడం జరిగిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గం సంక్షేమ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాట ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సస్యశ్యామలంగా మారిందన్నారు. పుట్టిన బిడ్డనుండి పండు ముసలి వరకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. బలహీన వర్గాలతో పాటు మైనార్టీలకు, మహిళలకు సంక్షేమ పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తున్నదన్నారు.

మహిళలకు సమున్నత గౌరవాన్ని ఆదరణను కల్పిస్తుందని, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య లక్ష్మితో బలవర్థకమైన, పోషక పదార్థాలు అందించడం, దివ్యాంగులకు స్కాలర్‌షిప్స్, వివాహ ప్రోత్సాహకాలు అందుతున్నట్లు తెలిపారు. ప్రపంచ సమయంలో కేసీఆర్ కిట్టు, ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో ఆర్థిక సహాయం, చదువుకునేందుకు ఉపకార వేతనాలు, ఉపాధి కోసం వడ్డీలేని రుణాలు, వృద్ధాప్యంలో ఆసరా పింఛన్లతో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దళితబంధుతో దళితులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా రూ.10 లక్షల సాయం అందుతున్నదన్నారు. ఈ గిరిజనులకు కులాంతర వివాహ ప్రోత్సాహాలు, అభ్యున్నతి కోసం ప్రత్యేక రుణాలు అందుతున్నాయన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూకట్‌పల్లి నియోజకవర్గంలో 44వేల మంది లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. నియోజకవర్గంలో 31,857 లబ్దిదారులకు ఆసరా పింఛన్లు అందుతున్నాయని.. మాతాశిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 85 అంగన్‌వాడీ కేంద్రాలతో 15వేలకు పైగా బాలింతలు, గర్భిణులు లబ్దిపొందారు.. ఆరోగ్యలక్ష్మితో 2వేల మంది లబ్దిదారులకు, ఆరుమంది అంగవైకల్యం కలిగిన వారికి మేలు జరిగిందన్నారు. వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ అండ్ లాండ్రీలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా 1003 మంది లబ్దిపొందుతున్నారని.. కల్యాణలక్ష్మితో 5530 మంది.. బీసీ, ఈబీసీ ఉపకార వేతనాలతో 79101 మంది, సబ్సిడీ మంజూరుతో 2018 మంది, గుడుంబా ప్రభావిత పునరావాస పథకంతో 18 మంది లబ్దిపొందినట్లు తెలిపారు.

జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో షాదీముబారక్‌తో 5195 మంది, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకంతో 31661 మంది, చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకంతో 47 మంది, స్వయం ఉపాధి పథకంతో 132 మంది లబ్దిపొందినట్లు తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 5530 మందికి కల్యాణలక్ష్మితో తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ 20262 మంది, ప్రీ మెట్రిక్ ద్వారా 118 మంది, అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి ద్వారా 35 మంది విద్యార్థులు లబ్దిపొందారని.. దళితబంధుతో రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ మెట్రిక్ ద్వారా 4096 మందికి, ప్రీ మెట్రిక్ ద్వారా 11 మందికి, అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి ద్వారా ఒకరికి, కళ్యాణలక్ష్మితో 168 మందికి లబ్ది చేకూరిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శిరీషాబాబురావు, జూపల్లి సత్యనారాయణ, సబీహాబేగం, డీసీ రవికుమార్, తాసీల్దార్ గోవర్ధన్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సుపరిపాలనతో ప్రగతిపథంలో తెలంగాణ : మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి, జూన్ 10: ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడ్డ తెలంగాణ ప్రాంతం సుపరిపాలనతో ప్రగతిపథంలో దూసుకుపోతుందని అన్నారు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సుపరిపాలన వేడుకల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేరుకుంటున్నదని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధుల సంస్కరణలతో సమృద్ధిగా నిధులు, విధులు ఇవ్వడంతో అభివృద్ధి అద్భుతంగా కొనసాగుతున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చారిత్రాత్మకంగా ప్రగతి పథంలో పల్లెలు నడుస్తున్నాయి. మౌలిక సదుపాయాలతో గ్రామాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయి. ఉమ్మడి పాలనలో అధోగతిలో గ్రామాలు ఉండేవి. విధులు, నిధులు ఉండేవి కావని పేర్కొన్నారు.

60 ఏళ్ల ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి జరగక వెనుకబడిపోయిందని వివరించారు. ప్రభుత్వం ప్రజలకు చేరువలో పరిపాలన విభాగాల పునర్విభజన చేపట్టిందని, కొత్త పరిపాలనా విభాగాలను కూడా ఏర్పాటు చేసిందన్నారు. 2016 అక్టోబర్ కు ముందు తెలంగాణలో 10 జిల్లాలుండగా నేడు 33 జిల్లాలు అయ్యాయని తెలిపారు. చిన్న పరిపాలన విభాగాలతో సమర్థవంత పాలన కొనసాగుతుందని ఆయన వివరించారు. కొత్త డివిజన్లు, మండలాలు, పంచాయతీలను ఏర్పాటుచేసిందన్నారు.

ఉత్సాహవంతులైన యువ కలెక్టర్లను కొత్త జిల్లాలకు కేటాయించడంతో అభివృద్ధి కార్యక్రమాల వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. పోలీసు కమిషనరేట్ల పరిధి, పోలీస్‌స్టేషన్ల పరిధి తగ్గడం వల్ల నేర నియంత్రణ, నేర పరిశోధన సులువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేవల అందజేతను మెరుగు పరచడంకోసం సాంకేతిక విజ్ఞానాన్ని భారతదేశం అక్కున చేర్చుకొంది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 10:'వృద్ధి సాధన కై సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకొన్న తొమ్మిది సంవత్సరాలు' అనే అంశాన్ని గురించిన వ్యాసాల ను, వీడియో స్ ను, గ్రాఫిక్స్ ను మరియు సమాచారాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న శేర్ చేశారు.

"పాలన లో క్రాంతి ని తీసుకు రావడం కోసం మరియు సేవ ల అందజేత ను మెరుగు పరచడం కోసం భారతదేశం సాంకేతిక విజ్ఞానాన్ని స్వీకరించింది. సాంకేతిక విజ్ఞానం ప్రజల జీవనం లో కార్యకుశలత ను మరియు సౌలభ్యాన్ని తీసుకు వచ్చింది. అది డిజిటల్ మాధ్యం పరంగా శక్తియుక్తమైనటువంటి భారతదేశాన్ని నిర్మించేందుకు జరుగుతున్న ప్రయాసల ను సైతం వృద్ధి చెందింప చేసింది.

19న హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం : పీసీసీఎఫ్ డోబ్రియాల్

హైదరాబాద్, జూన్ 10: ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ ఆధ్వర్యంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ పేర్కొన్నారు. కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత చాలా ముందు చూపుతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం ప్రారంభించారని, ఈ పథకం అద్భుత విజయాలు సాధించిందని తెలిపారు. అదే ఉత్సాహంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించే హరితోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గ్రామస్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షాలకు అనుగుణంగా తొమ్మిదో విడత హరితహారాన్ని ప్రారంభించి, ముమ్మరం చేయాలని సూచించారు. సమావేశంలో సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ హరితహారం విజయాలపై ప్రచారం చేయాలన్నారు. ప్రజల్లో మరింతగా పర్యావరణ స్పృహ పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

రాష్ట్ర మంతటా పరుచుకున్న పచ్చదనం, ప్రతీ గ్రామంలో వెలిసిన నర్సరీలు, ప్రకృతి వనాలు, రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్, అర్బన్ ఫారెస్ట్ పార్కులు, అటవీ పునరుద్ధరణ ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారని, ఇవే విజయాలను పోస్టర్లు, వీడియోల ద్వారా ప్రదర్శించాలని తెలిపారు. 19న రాష్ట్రంలో ఉన్న అన్ని నేషనల్ పార్కులు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు, జూ పార్కుల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు పీసీసీఎఫ్ వెల్లడించారు.

పిల్లల్లో పర్యావరణ స్పృహ పెరిగేలా అయా ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని అన్ని జిల్లాల అధికారులకు సూచించారు. సాగునీటి శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూముల్లో ప్రత్యేక హరితోత్సవం నిర్వహించాలన్నారు. గ్రామాలు, మండలాల్లో కొత్తగా మొక్కలు నాటే ప్రాంతాలకు దశాబ్ది వనాలుగా నామకరణం చేయాలని సూచించారు. 19న రాష్ట్రవ్యాప్తంగా జరిగే మొక్కల నాటే కార్యక్రమం కోసం పెద్ద మొక్కలు, ప్లాంట్ మెటీరియల్ సిద్ధం చేయాలని, అన్ని స్థాయిల్లో ప్రజా ప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. సమావేశంలో అన్ని జిల్లాల అటవీ అధికారులు, గ్రామీణ అభివృద్ధి, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 11 న తెలంగాణా సాహిత్య దినోత్సవం

మెదక్, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి):తెలంగాణా సాహిత్య దినోత్సవంలో భాగంగా ఈ నెల 11 న ఆదివారం మెదక్ పట్టణంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న తెలంగాణా సాహిత్య దినోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాన్నం 3 . 00 గంటలకు కొల్చారం లోని మల్లినాథ సూరి విగ్రహానికి పూలమాలతో సాహిత్య నీరాజన కార్యక్రమం ఉంటుందని అన్నారు. అనంతరం 4 . 00 గంటల కు స్థానిక సాయి బాలాజీ గార్డెన్స్ ప్రక్కన గల హ్యాపీ మూమెంట్ బాంకెట్ హాల్ లో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇట్టి కవి సమ్మేళనంలో తెలంగాణా అస్తిత్వం, తెలంగాణా సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా కవితలు ఉంటాయని అన్నారు. ఇందుకోసం పేరు నమోదు చేసుకొని ఎంపిక కమిటీ ద్వారా ఆహ్వానం అందుకున్న కవులు మాత్రమే ఇట్టి కవి సమ్మేళనంలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సాహితీ అభిమానులు,అధికారులు , తదితరులు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

సోమవారం నాటికి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

మెదక్, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి):సోమవారం నాటికి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుందని అదనపు కలెక్టర్ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 407 కొనుగోలు కేంద్రాల ద్వారా 62,985 మంది రైతుల నుండి 593 కోట్ల 25 లక్షల విలువగల 2,87,987 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 2,76,520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. ఇందుకు సంబంధించి 28,434 మంది రైతులకు సుమారు 226 కోట్ల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలో వేశామని, మిగతా డబ్బులను త్వరలో జమ చేస్తామన్నారు. టాబ్ ఎంట్రీ కూడా వేగవంతంగా జరుగుతుందని, 85 శాతం టాబ్ ఎంట్రీ పూర్తయ్యిందని, మిల్లర్లు కూడా 91 శాతం అకనాలెడ్జ్మెంట్ ఇచ్చారని ఆయన తెలిపారు. జిల్లాలో 3,51,990 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా శుక్రవారం వరకు 2,87,987 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని, ఈ మూడు రోజులలో రైతుల నుండి ధాన్యం పూర్తిగా కొనుగోలు చసి సోమవారం సాయంత్రం నుండి కొనుగోలు కేంద్రాలు మూసివేస్తామని రమేష్ తెలిపారు .

స్వరాష్ట్రంలో గడపగడపకూ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే గోవర్ధన్

కామారెడ్డి, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి): స్వరాష్ట్రంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దీంతో ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లి విరుస్తుందని ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన సుపరిపాలన సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ నూతనంగా కామారెడ్డి జిల్లాను ఏర్పాటు చేయడం వల్ల పాలన ప్రజల వద్దకు చేరువైందని తెలిపారు. దీంతో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో ఎన్నో మార్పులు వచ్చాయని వెల్లడించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకమందని ఇల్లు లేదని, లబ్ధిదారుడు లేని కుటుంబం లేదని పేర్కొన్నారు.

జిల్లా ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి రాష్ట్రంలో అన్ని రంగాల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచే విధంగా చూడాలని కోరారు. ప్రభుత్వం అన్ని కులాలకు, మతాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శోభ , కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. జిల్లాలో కార్పొరేట్ పాఠశాలల తరహాలో బీబీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయం, భవానిపేట గ్రామపంచాయతీ భవనం నిర్మించారని తెలిపారు. నూతన రాష్ట్రంలో 95 శాతం స్థానికులకే ఉద్యోగాలు పొందే అవకాశం లభించిందని తెలిపారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా రెవెన్యూ కలెక్టర్ చంద్రమోహన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రం సిద్ధిస్తేనే ప్రజలకు చక్కటి పాలన

మెదక్, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి):స్వరాష్ట్రం సిద్ధిస్తేనే ప్రజలకు చక్కటి పాలన అందిస్తామని 2001 లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలో ఒక దృఢసంకల్పం ఏర్పరచుకొని రాష్ట్రం సిద్ధించిన తరువాత అందరి ఆలోచనలకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనతో సుపరిపాలన అందిస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ అత్యంత పారదర్శకమైన సుపరిపాలన అందించుటకు వివిధ శాఖలను పునర్వ్యవస్థీకరించి, సిబ్బందితో పాటు అధికారాలు, అవసరమైన నిధులు అందజేస్తూ బలోపేతం చేసిందని అన్నారు. ఆన్ లైన్ విధానం ద్వారా ఏకగవాక్ష పద్ధతిలో గడువులోగా అనుమతులిస్తూ ఒక్క పైసా ఖర్చు లేకుండా ప్రజలకు చేరువలో ఉంటూ సమర్థవంతమైన సేవలందిస్తున్నదని అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనస భ్యులు మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉన్నపుడు వివిధ పనుల నిమిత్తం వ్యయప్రయాసలకోర్చి వెళ్లినా కొన్ని సార్లు పనులు అయ్యేవి కావని , కానీ నేడు నూతనంగా మెదక్ జిల్లా ఏర్పాటు తో పాటు రెండు రెవెన్యూ డివిజన్లు, 3 మునిసిపాలిటీలు, 6 మండలాలు, 157 గ్రామా పంచాయతీల ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత చేరువై సుపరిపాలన అందించుటకు, మానిటరింగ్ చేయుటకు సులువైందని అన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా నిర్మించిన సమీకృత నూతన కలక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయ భవనాలను త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, తద్వారా వివిధ కార్యాలయాలలో పనులు నిమిత్తం వచ్చే ప్రజలకు ప్రయాస తప్పుతుందని అన్నారు. పరిపాలనలో సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్రతి శాఖ ప్రజలకు మరింత చేరువై బాధ్యతగా పనిచేస్తున్నాయని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ఇన్నోవా వాహనాలు, నిధుల కేటాయింపు, షీ టీమ్ ల ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ పోలీస్ వాతావరణం కల్పించిందని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా సౌకర్యాలు ఏర్పడ్డాయని, ప్రజలు గ్రామాలలో ఉండడానికి మొగ్గు చూపుతున్నారని, ఇదే తెలంగాణా సాధించిన ప్రగతికి గీటురాయని అన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి మాట్లాడుతూ బండికి రెండు చక్రాల్లా అభివృద్ధి, సంక్షేమం లో ప్రభుత్వం దూసుకెళ్లుతున్నదని, నేడు ఏ రాష్ట్రం వెళ్లినా మన రాష్ట్రంలో బ్రహ్మాండంగా జరుచున్న అభివృద్ధి గురించి అడుగుతున్నారని అన్నారు. ప్రజల సౌలభ్యం కోసం పాలన వ్యవస్థను వికేంద్రీకరించి అందిస్తున్న సుపరిపాలనాపై దేశం యావత్తు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నదని అన్నారు. త్వరలో జిల్లాకు కాళేశ్వరం జలాలు పూర్తి స్థాయిలో వస్తే ఇంకా బాగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత చేపట్టిన సంస్కరణలు, సుపరిపాలన, ప్రజలకు అందుతున్న అభివృధి సంక్షేమ కార్యక్రమాలను మననం చేసుకోవడానికే 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజలకు చేరువలో మానవీయ కోణంలో పారదర్శకంగా సేవలందిస్తున్న ప్రభుత్వం ఉత్తమమని, ఆ దిశగా తెలంగాణా ప్రభుత్వం ప్రజలకు చేరువలో సుపరిపాలన అందిస్తూ మన్ననలు పొందుతున్నదని అన్నారు. ప్రతి కార్యక్రమంలో పారదర్శకఉండేలా ఆన్ లైన్ వ్యవస్థను పటిష్ట పరిచి టీఎస్ ఐ పాస్, టీఎస్ బి పాస్, ధరణి, మీ-సేవ వంటి విధానాల ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా గడువులోగా అనుమతులిస్తున్నదని అన్నారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ రాష్ట్రం, దేశం అభివృద్ధి శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందని, శాంతిభద్రతలు అదుపులో ఉంటె అభివృద్ధి వికసిస్తుందని అన్నారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా అదనపు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వల్ల పరిధి తగ్గి ప్రజలకు మరింత చేరువకావడం, వాహనాల కేటాయింపు, నిధులు మంజూరు వల్ల సులువుగా మానిటరింగ్ చేయుటకు, నేరాలను అరికట్టుటకు వీలయ్యిందని అన్నారు. అంతకుముందు సుపరిపాలన దినోత్సవ కరపత్రాన్ని ఎమ్మెల్యేలు ప్రజాప్రనిధులు, కలెక్టర్ ఆవిష్కారిం చారు. అనంతరం ప్రగతి నివేదికను వినిపించారు. ఆ తరువాత ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బతి జగపత్, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, బొంది రవీందర్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు శేరి నారాయణ రెడ్డి, హరికృష్ణ,సిద్ది రాములు, వినోద, జెడ్పిటిసి కృష్ణ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంపుదల..దివ్యాంగుల హర్షం..రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

హైదరాబాద్, జూన్ 10:రాష్ట్రంలో దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్ను మరో వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటనపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.3,116కు వెయ్యి రూపాయలు కలిపి రూ.4,116 అందజేస్తామని నిన్న మంచిర్యాల జిల్లాలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు శనివారం రాష్ట్రమంతటా సీఎం కేసీఆర్, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ దివ్యాంగుల పాలిట దేవుడని వారు అభివర్ణించారు. హైదరాబాద్ నగరం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం మరోసారి గొప్ప మనసును చాటుకున్నారని పేర్కొన్నారు.

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందా కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వెల్పల్లి మండలం జాగ్గాసాగర్ గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పెన్షన్ను పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో , వేములవాడ నియోజకవర్గం గొల్లపల్లి కొలనూరు గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు.

సిరిసిల్లా జిల్లా మండేపల్లి గ్రామంలో కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపీటీసీ బుస్స స్వప్న లింగం, పాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బీఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, అసాని ప్రతాప్ రెడ్డి,గుర్రం కిషన్ గౌడ్, రాగిపెల్లి కిష్టారెడ్డి, కదారి శ్రీను, లింగంపెల్లి రాజు, పెద్ది రాజు, దివ్యాంగులు పాల్గొన్నారు.

పుష్పలంకరణ వేడుకకు హాజరైన పరికపల్లి

ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): చింతకాని మండల కేంద్రం లో కీలారు జగమోహన్- సరోజినీల మనుమరాలు మేదస్వీ ఓణిల వేడుకకు హాజరై ఖమ్మం వివిసి పంక్షన్ హాల్ లో చిన్నారిని ఆశీర్వదించిన పొంగులేటి శ్రీనన్న సైన్యం నాయకులు పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్, గడల నరేంద్ర నాయుడు, పాప గంటి చిన్నబాబు, కావూరి శ్రీను, దొడ్డ బాబు, పునాటి బాబు, జెట్టి కృష్ణ, అగస్టిన్, అనిమోలు కృష్ణ, యూత్ అధ్యక్షులు ఉటుకూరు రంజిత్, పదిమల నరేష్, నవీన్, కటుకూరి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సుప్రియా సూలే, ప్రఫుల్ పటేల్.. ప్రకటించిన శరద్ పవార్

ముంబై, జూన్ 10:మహారాష్ట్రకు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ శరద్ పవార్ (రాష్ట్రజీతీజీట ఖజీలిజీతీ) శనివారం కీలక ప్రకటన చేశారు. తన కుమార్తె, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, పార్టీ ఉపాధ్యక్షుడు ప్రఫుల్ పటేల్ను ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా వెల్లడించారు.

1999లో పీఏ సంగ్మాతో కలిసి ఎన్సీపీని ఏర్పాటు చేసిన శరద్ పవార్, ఆ పార్టీ 25వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. గతంలో పార్టీలో తిరుగుబాటుకు ప్రయత్నించిన మేనల్లుడు, ఎన్సీపీ కీలక నేత అజిత్ పవార్ సమక్షంలోనే శరద్ పవార్ ఈ విషయాన్ని వెల్లడించారు.

కాగా, శరద్ పవార్ గత నెలలో ఎన్సీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. శరద్ పవార్ రాజీనామాను తిరస్కరించడంతోపాటు ఎన్సీపీ అధ్యక్షుడిగా కొనసాగాలని సూచించింది. పార్టీ నేతలు నచ్చుజెప్పడంతో శరద్ పవార్ తన మనసు మార్చుకున్నారు.

ఎన్సీపీ అధ్యక్షుడిగా కొనసాగేందుకు అంగీకరించారు. అయితే పార్టీ వారసుల అంశంపై చర్చకు ఇది దారి తీసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సుప్రియా సూలే, ప్రఫుల్ పటేల్ను శరద్ పవార్ ప్రకటించారు.

పోలీస్ నార్కోటిక్ డాగ్ "టామీ" మృతి

ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): 2015 బ్యాచ్ చెందిన పోలీస్ నార్కోటిక్ డాగ్ "టామీ" అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచింది. మాధకద్రవ్యాలు కనిపెట్టడంలో మొహినాబాద్ లో శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ "టామీ" శిక్షణలోనే గోల్డ్ మెడల్ సాధించింది. ఎనిమిది సంవత్సరాల పాటు గంజయి వంటి మాదకద్రవ్యాల వెలికితీయడంలో కీలక భూమిక పోషించి పోలీసులకు సహకరించింది. రిజర్వ్ ఇన్స్పెక్టర్ రవి, శ్రీనివాస్ ,డాగ్ హ్యాండ్లర్ సూరజ్ కుమార్ మృతి చెందిన పోలీస్ జగిలం వద్ద పుష్పగుచ్చం వుంచి నివాళులు అర్పించారు. అనంతరం టామీ అంత్యక్రియలు నిర్వహించారు.

ఈటల రాజేందర్‌కు హైకమాండ్ కీలక బాధ్యతలు!

హైదరాబాద్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ బీజేపీలో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నాయా..? అంతే అవునని సమాదానం వస్తుంది .ఈ క్రమంలో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. రాష్ట్రంపై స్పెషల్ ఫోకస్ పెట్టిన బీజేపీ పెద్దలు ఏ చిన్నపాటి అవకాశం వచ్చినా సరే సువర్ణావకాశంగా మలుచుకుంటున్నారు. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు, ఉద్యమాకారుడు అయిన ఈటల రాజేందర్‌కు హైకమాండ్ కీలక బాధ్యతలు కట్టబెట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బీజేపీ ప్రచార కమిటి చైర్మన్‌గా ఈటల పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇక అధికారిక ప్రకటన మాత్రమే మిగిలుందని తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో బీసీ నాయకత్వాన్ని సీఎం అభ్యర్థిగా బీజేపీ జనాల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది. అందుకే రాష్ట్ర బీజేపీలో ఇప్పటికిప్పుడు కీలక పరిణామాలు చోటుచేసుకుం టున్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుడికి పెద్ద పీట వేశామన్న భావన జనాల్లోకి పెద్దఎత్తున తీసుకెళ్లడానికి కూడా ఈటలకు ఈ పదవి ఇస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అంతేకాదు.. ఈటలతో పాటు డీకే అరుణకు కూడా కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని ఢిల్లీ వర్గాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

గత కొంత కాలంగా బీజేపీలో వివాదాలకు కేంద్ర బిందువుగా ఈటల మారారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాదు.. ఈయన రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కూడా వార్తలు గుప్పుమన్నాయి. అసలు బీజేపీలో ఈయన ఇమడలేకపోతున్నారని.. అతి త్వరలోనే భవిష్యత్తు కార్యాచారణ ప్రకటించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదన్నట్లుగా వార్తలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో అసంతృప్తితో ఉన్న ఈటలను బీజేపీ పెద్దలకు ఢిల్లీకి పిలిపించుకున్నారు. శుక్రవారం నాడు తన ముఖ్య అనుచరులతో ఈటల అస్సోం వెళ్లారు. అస్సోం సీఎం హేమంత్ బిశ్వశర్మను కలిసి ఢిల్లీ వెళ్లారు ఈటల. అనంతరం హస్తినలో బీజేపీ అగ్రనేతలను రాజేందర్ కలుసుకున్నారు. ఇవాళ అంతా వరుస భేటీలతో ఈటల బిజిబిజీగా గడుపుతున్నారు. ఇవాళ తెల్లారేలోపు లేదా శనివారం ఉదయం 'బీజేపీ ప్రచార కమిటీ చైర్మన్' గా ఈటల పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని ఈటల తన ప్రధాన అనుచరులకు ఈటల సమాచారం ఇచ్చారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈటల పేరు గల్లీ నుంచి ఢిల్లీ వరకూ వినిపిస్తోంది.

మొత్తానికి చూస్తే.. బీజేపీలో ప్రచార కమిటీ ఒకటి ఉందని.. చైర్మన్ అని ఎక్కడా లేదు. అయితే కర్ణాటక కాంగ్రెస్‌లో ప్రచార కమిటీ కీలక పాత్ర పోషించింది. అందుకే ఈ ఫార్ములాను తెలంగాణలో బీజేపీ అమలుచేయబోతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈటలకు ఈ పోస్ట్ ఇవ్వడం నిజమే అయితే రాష్ట్ర బీజేపీలో మరోసారి పొలిటికల్ హీట్ పెరడం పక్కా.. ఇందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదని చెప్పుకోవచ్చు. ఎందుకంటే బీజేపీలో ఈటల-బండి వర్గాల మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనేంతలా పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈటలకు ప్రమోషన్ ఇస్తున్నారంటే కచ్చితంగా మరోసారి రచ్చ రచ్చయ్యే ఛాన్స్ ఉంది. వీటన్నింటినీ ఢిల్లీ పెద్దలు ఎలా హ్యాండిల్ చేస్తారో ఏంటో మరి.

పోలవరం నిషేధిత ప్రాంతమా?: రామకృష్ణ

అమరావతి జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పోలవరం నిషేధిత ప్రాంతమా? అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రశ్నించారు. పోలవరం లో పర్యటిస్తే అరెస్టులు చేస్తారా? అని ప్రశ్నించారు.

గతంలో పోలవరం పర్యటన సందర్భంగా రాజమండ్రిలో తనను కూడా అడ్డుకుని అరెస్టు చేశారని గుర్తుచేశారు.

ఇప్పుడు దేవినేని ఉమా, నిమ్మల రామానాయుడు తదితరుల అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు పోలవరంలో పర్యటించకూడదా?, పోలవరం నిర్మాణంలో జగన్ సర్కార్ ఏ తప్పు చేయకపోతే భయమెందుకు? అని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వమే ప్రతిపక్షాలను పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు తీసుకెళ్లాలన్నారు.

వైరా మండలంలో పలు శుభకార్యాలలో పాల్గొన్న బాణోత్ మదన్ లాల్



ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): వైరా మునిసిపాలిటీ మరియు మండలంలో శనివారం వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. వైరా మునిసిపాలిటీ పరిధిలోని శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన కొణతాలపల్లి సుబ్బారావు కోటేశ్వరి దంపతుల షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న వైరామాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ సుబ్బారావు కోటేశ్వరి దంపతులను ఆశీర్వదించారు. పరుచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుక లో పాల్గొన్న బాణోత్ మదన్ లాల్ నూతన దంపతులు ఆయన నాగనబోయన నరసింహారావు సరిత దంపతులను ఆశీర్వదించారు.వైరా మండలం ముసలి మడుగు గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న బాణోత్ మదన్ లాల్ నూతన దంపతులు ఆయన కాటంరాజు నవ్యలను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,కొత్త వెంకటేశ్వర రావు,మాదినేని ప్రసాద్, హనుమకొండ రమేష్,పాములు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి తడికమళ్ళ నాగేశ్వరరావు, నర్వనేని నారాయణరావు,నర్వనేని శ్రీనివాస్ రావు,,నల్లబొలు వెంకటరెడ్డి,చల్లా నరసింహారావు, గుజ్జర్లపూడి దేవ రాజు,కారూకొండ బోస్,బత్తుల లింగారావు,కొమ్ము సైదులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం ఉదృతం

-విద్యార్థి సంఘాల అఖిల పక్ష సమావేశంలో ఎంపి ఆర్. కృష్ణయ్య పిలుపు

హైదరాబాద్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉదృతం చేయాల్సిన అవసరం ఉందని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందర య్య విజ్ఞాన కేంద్రంలో విద్యార్థి సంఘాల అఖిల పక్ష సమావేశం విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామ కృష్ణ అధ్యక్షతన ఓయు జేఏసి ఛైర్మన్ కొత్తపల్లి తిరుపతి, బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు వెలుపల సంజయ్, అమ్మ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పరీక్షిన్ రాజు, బిఎస్పి,పార్టీ విద్యార్థి సంఘం నాయకులు సంజయ్, ఎంఎస్ఎఫ్, విద్యార్థి సంఘం నాయకులు శాంతి కుమార్, బిసి యువజన విద్యార్థి సంఘం నాయకులు శాంకు యాదవ్, గాఅ/గా/ఐఅ/మైనారిటీ విద్యార్థి సంఘం నాయకులు మహేశ్, ఎన్టివిఎస్ విద్యార్థి సంఘం నాయకులు తిరుపతి, జూని యర్ అడ్వకేట్ సంఘం నాయకులు వంశీ కృష్ణ, ఎంఎస్ఎఫ్,, బిఎస్ఎఫ్,, విజేఎస్, డిఎంఎస్ఏ, టిఎన్ఎస్విఎస్, వివిఎస్, నిరుద్యోగుల జేఏసిమరియు వివిధ విద్యార్థి సంఘం నాయకులు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు .ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివితే బి.సి. విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని, అలాగే ఐఐ.టి, ఐ.ఐ.ఎం ఎన్.ఐ.టి తదితర కోర్సులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలని, పెరిగిన ధరల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని, ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కు గురుకుల పాటశాలలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశ పరీక్షతో సంబంధం లేకుండా విద్యను అందించాలని, ధరఖాస్తు చేసుకొన్న ప్రతి విద్యార్థికి విదేశీ విద్యా నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రం లో కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి, వాటికి భవనాలు నిర్మించాలని, పాత కలెక్టర్ భవనాలను కాలేజీ హాస్టల్ లకు కేటాయించాలని, బి.సి స్టడీ సర్కిల్ కు రూ. 200 కోట్లు కేటాయించాలని, కోచింగ్ పద్ధతులు మార్చాలని,ల అర్హులందరికీ ఆూఅ, పోలీస్,గాఎ, గ్రూప్-1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటీ పరికలకు కోచింగ్ ఇవ్వాలని, జూనియర్ అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ. 1000 నుంచి 10 వేలకు పెంచాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేముల రామ కృష్ణ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, తెలంగాణ జేఏసీ చైర్మన్ కొలా జనార్దన్, విద్యార్థి సంఘం నేత అనంతయ్య,అడ్వ కేట్ జేఏసీ ప్రతినిధి వంశీ కృష్ణ, జగదీష్, పాల్గొన్నారు.

దయన్న సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి- ఎంపిపి

మహబూబాబాద్, జూన్ 10:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం , తహసీల్దార్ కార్యాలయలలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ సంబరాలలో పెద్దవంగర ఎంపిపి ఈదురు రాజేశ్వరి , జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

ఎంపిపి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం,ప్రజలకు సుపరిపాలన అందించడం కొరకు ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు.

నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దవంగర మండలాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపిపి, జడ్పీటీసీతో కలిసి సంబరాలలో భాగంగా కేక్ కట్ చేసి, సీఎం కెసిఆర్ మరియు మంత్రి దయన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాంబులను పేల్చి ఘనంగా సంబరాలు చేయడం జరిగింది.

అదేవిధంగా పోచంపల్లి గ్రామానికి శివరాత్రి ఎల్లమ్మ కు కళ్యాణలక్ష్మి చెక్కును పంపిణి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ,మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,శ్రీరామ్ సుదీర్,ఎంపీడీఓ బి.వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దారు జి.రమేష్ బాబు, ఎంపిఓ సత్యనారాయణ, ఆర్ఐ లస్కర్,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్,మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, కేతిరెడ్డి సోమనరసింహరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, ముత్తినేని శ్రీనివాస్,మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, బంధు వెంకన్న,బానోత్ వెంకన్న, సలీదండి సుధాకర్, దుంపల సమ్మయ్య, సర్పంచ్లు చింతల భాస్కర్,ధరవత్ భీమా, ఎంపీటీసీ సభ్యులు ఎదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, అనపురం రవి,చింతకింది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శిలు, విఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్ తెలంగాణ రాష్ట్రం - మంత్రి హరీష్ రావు

-సుపరిపాలన దినోత్సవం, రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన మంత్రి హరీష్ రావు

-సంగారెడ్డి జిల్లా ఏర్పాటుతో జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేరింది

-చిన్న జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు చేరువైన పాలన

సంగారెడ్డి, జూన్ 10 (నేటినిజం ప్రతినిధి): ప్రజలకు చేరువగా పాలనను అందిస్తూ, పారదర్శకంగా లబ్ధి చేకూరుస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ సుపరిపాలనను అందిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా కొండాపూర్ మండలం మల్కాపూర్ లోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో సుపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ తలబాటు లేని పరిపాలన అందిస్తున్నారని, నవ్వినచోటే నాప చేను పండినట్లు కెసిఆర్ చూపించారన్నారు. తెలంగాణ వస్తే నక్సలైట్ల రాజ్యం వస్తుందని, హైదరాబాదులో కర్ఫ్యూ వస్తుందని, చీకటిమయం అవుతుందని, తెలంగాణ వారికి పరిపాలన రాదని అంటూ పలు కారణాలు చెప్పి ఆనాడు ఆంధ్ర పాలకులు అడ్డుకున్నారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత కరెంటుతో వెలుగు, జిలుగులు నిండా యని, దేశానికే తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు. నేడు తెలంగాణ ను కెసిఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. తొమ్మిది ఏళ్ల లో ముఖ్యమంత్రి కెసిఆర్ అందించిన సుపరిపాలనే అందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వారే ఈరోజు పాశ్చాత్తాప పడుతున్నట్లు ఇటీవల తెలుసుకున్నానని మంత్రి అన్నారు.

సంగారెడ్డి జిల్లా ను ఏర్పాటు చేసి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని, చిన్న జిల్లాల ఏర్పాటుతో ప్రజల ముంగిట్లోకి పాలన చేరువైందన్నారు. జిల్లాల పునర్విభజన తర్వాత జిల్లాలో కొత్తగా మూడు రెవిన్యూ డివిజన్లు, 9 మండలాలు, 4 మున్సిపాలిటీలు, 190 గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువ చేశామన్నారు. 500 జనాభా దాటిన జిల్లాలోని 81 గిరిజన తండాలను, గూడాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశామని, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని అన్నారు. ఏ సంఘం లేని వారు ఎవరంటే రైతులు మాత్రమేనని, అలాంటి రైతుల కోసం రాష్ట్రంలో 6100 రైతు వేదికలు కట్టి రైతులను సంఘటితం చేశామన్నారు. జిల్లాలో 116 రైతు వేదికలను ఏర్పాటు చేశామన్నారు. ఒకప్పుడు నీటికి కట కటపడిన రాష్ట్రం జల సిరులతో, పాడి పంటలతో తులతూగుతుందన్నారు. రాష్ట్రం గొప్పతనం తెలియాలంటే సర్పంచ్ లు అందరిని పక్కనే గల మహారాష్ట్రకు లేదా గుజరాత్ కు తీసుకువెళ్లి వారి పరిపాలనను, వారి అభివృద్ధి ఎలా ఉందో చూపించాలని కలెక్టరుకు సూచించారు. అప్పుడే తెలంగాణది ఎంత గొప్ప మోడల్ అన్నది తెలుస్తుందన్నారు. వాస్తవాలను ప్రజలకు చెప్పాలని అన్నారు.

ధరణిని పకడ్బందీగా రూపొందించిన ఘనత ముఖ్యమంత్రిదన్నారు. ప్రజలకు నయా పైసా ఖర్చు లేకుండా 65 లక్షల మంది రైతులకు 60 వేల కోట్ల రూపాయలు రైతుబంధు జమ చేశామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఆన్లైన్ డిజిటల్ ట్రాన్సాక్షన్లో తెలంగాణ టాప్ లో ఉందన్నారు. కెసిఆర్ మాటలు తక్కువ ,చేతులు ఎక్కువని, ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని అది చేస్తున్నారన్నారు. దేశంలో అత్యధిక వేతనాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులేనన్నారు. దివ్యాంగులకు 3016 నుండి 4016 రూపాయల పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి రావలసిన లక్ష 30 వేల కోట్ల నిధులు కేంద్రం ఆపుతుందన్నారు. గతంలో లీడర్లు, పైరవీకారులు జేబుల్లోకి వెళ్లే డబ్బులు ఈరోజు ఖజానాకు వస్తున్నాయన్నారు. సంపద పెంచి, పేదలకు పంచేలా, నేరుగా లబ్ధిదారుల ఖాతాలో కి పోతున్నాయని మంత్రి అన్నారు. ఇతర రాష్ట్రాలు మన అభివృద్ధి గురించి తెలుసుకొని మన దగ్గర నేర్చుకుపోతున్నాయన్నారు. ఏ సంక్షేమ పథకం అయిన కుల, మత, పార్టీలకు అతీతంగా న్యాయంగా, ధర్మంగా అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తెలంగాణ పారిశ్రామిక స్థాపన సరళీకృత పద్ధతులతో దేశ విదేశాల నుండి తెలంగాణకు పరిశ్రమలు వెల్లువెత్తుతున్నాయన్నారు. రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ పాలన అయితేనే అది సాధ్యమని వారికి అండగా ఉండాలని మంత్రి కోరారు.

అనంతరం ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన జహీరాబాద్ మండలం కొత్తూరు బి, మనూరు మండలం కమలాపూర్, సురాశిపేట మండలం ఇశ్రీతాబాద్, అమీన్పూర్ మండలం వడక్ పల్లి, మునిపల్లి మండలం పెద్దలోని, హత్నూర మండలం మధుర గ్రామపంచాయతీల సర్పంచులను మంత్రి శాలువాలతో సన్మానించి, జ్ఞాపికను, సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా ఉత్తమ మండలంగా ఎంపికైన మండల ప్రజా పరిషత్ లు మొగుడంపల్లి, పటాన్చెరు మండలాల ఎంపీపీ లకు, జడ్పీటిసిలకు సన్మానించారు. ఉత్తమ మున్సిపాలిటీలుగా నారాయణఖేడ్, తెల్లాపూర్ మున్సిపాలిటీల మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లకు సన్మానించారు. అంతకుముందు దివ్యాంగుల పింఛన్ పెంపు పై హర్షం వ్యక్తం చేస్తూ దివ్యాంగులు మంత్రితో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంగారెడ్డి జిల్లా సుపరిపాలన దినోత్సవం కు సంబంధించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, మాణిక్ రావు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డిసిసిబి చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, జడ్పీ వైస్ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీస్ రెవెన్యూ అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

-హాల్ టికెట్ పైన ఫోటో మిస్ అయిన అభ్యర్థులు గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ సంతకం చేసిన 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకురావాలి

సంగారెడ్డి, జూన్ 10 (నేటినిజం ప్రతినిధి): జూన్ 11న జిల్లాలో నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శరత్ తెలిపారు. శనివారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ వన్ పరీక్ష సజావుగా జరిగేలా ఆయా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఇచ్చిన గైడ్లెన్స్ మేరకు తూచా తప్పకుండా పాటించాలని చీఫ్ సూపర్డెంట్ లకు సూచించారు. అభ్యర్థులు ఎవరికైనా హాల్ టికెట్ పైన ఫోటో రానట్లయితే, సంబంధిత అభ్యర్థి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ సంతకం చేసిన మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకు రావాలని, అదేవిధంగా ఇతర ఐడి ప్రూఫ్ కూడా తీసుకురావాలని సూచించారు. రూట్ ఆఫీసర్లు నిర్ణీత సమయంలో మెటీరియల్ హ్యాండ్ ఓవర్ చేయాలన్నారు. లైజన్ ఆఫీసర్లు పరీక్ష కేంద్రం ఎంట్రన్స్ లోనే హాల్ టికెట్లు, ఐడి ప్రూఫ్ లను పరిశీలించి అభ్యర్థులను లోనికి పంపాలన్నారు. నిబంధనల మేరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించని వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని, సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది చూసుకోవాలని చీఫ్ సూపర్డెంట్ లకు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు పటిష్టంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు. 144 సెక్షన్ అమల్లో ఉండాలని, పరీక్ష కేంద్రాలను దగ్గరలో, పరిసరాలలో గల జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను మూసివేయించాలన్నారు. పరీక్ష కేంద్రం లోపల ఏఎన్ఎంను మెడికల్ కిట్ తో అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. మరో మారు త్రాగునీరు తదితర మౌలిక వసతుల కల్పన చూసుకోవాలని తెలిపారు. రూట్ ఆఫీసర్లు అలా చేసిన కేంద్రాలకు సంబంధించిన మెటీరియల్ సరిగ్గా చూసుకొని తీసుకురావాలన్నారు.

టీ ఎస్ పి ఎస్సీ సూచించిన మేరకు నంబరింగ్, సీటింగ్ ప్లాన్ చేసుకోవాలన్నారు. నోటీస్ బోర్డులో హాల్ టికెట్ నంబర్లు, హాల్ నెంబర్ తదితర వివరాలను ప్రదర్శించాలని, అదేవిధంగా సైన్ బోర్డ్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఉర్దూ మీడియం, తెలుగు మీడియం అభ్యర్థులకు వేరు వేరుగా హాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రం లోకి చీఫ్ సూపర్డెంట్లు, లైజన్ ఆఫీసర్లకు మినహా ఎవ్వరికి కూడా సెల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, చీఫ్ సూపర్డెంట్లు, డిఆర్వో నగేష్, సంగారెడ్డి పటాన్చెరు డి.ఎస్.పిలు, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విజయగాథ సుపరిపాలన కు నిదర్శనం

-శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల,జూన్ 10:(నేటినిజం ప్రతినిధి): స్వయంపాలనలో సుపరిపాలనా

సౌరభాలను సమాజంలోని ప్రతి గడపకుచేరేలా కేసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు అన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ నందు తెలంగాణ సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

స్వరాష్ట్ర సాధన సమయంలోనే శ్రీ కేసీఆర్ తెలంగాణలో ప్రధానంగా మూడు స్తంభాలపై రాష్ట్ర పాలన ఉండాలని భావించారని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమం సుపరిపాలన ఈ మూడింటి వల్లే రాష్ట్రం ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చని భావించారని తెలిపారు.అభివృద్ధికి చిన్న రాష్ట్రాల ఏర్పాటు పరిష్కారమని దశాబ్దాలుగా పోరాటం చేసిన కాకతీయ ఆచార్యులు ప్రొఫెసర్ జయశంకర్, కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు రాజ్యాంగంలోనే మార్గం సుగమం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో నడిచి దశాబ్దాల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్నామని ఆయన తెలిపారు. రాజకీయ అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అందిపుచ్చుకొని కొత్త రాష్ట్రం తెలంగాణలో కొత్త చట్టాలతో పాటు, అన్ని కొత్తగా చేసుకుంటూ రాష్ట్రంకు కొత్త రూపు తెచ్చారని అన్నారు. కొత్త రాష్ట్రం వస్తే ఏమొస్తదో తెలంగాణ విజయగాథ నిలువెత్తు నిదర్శనంగా నిలబడిందన్నారు.స్వయం పాలన లో

పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి, సమత, కార్యసాధకత సామర్థ్యం, జవాబుదారీతనం లకు పెద్ద పీట వేసి సుపరిపాలన చేపట్టి ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేశారన్నారు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు కూడా పరిష్కార మార్గాలను సుపరిపాలనలో చోటు దక్కిందన్నారు.

సుపరిపాలన అంటే అధికారులకు మాత్రమే పరిమితమైన అంశమని కొందరు భావిస్తున్నారని పరిపాలన సంస్కరణలో రాజకీయవేతల పాత్ర ఎనలేనిదని ఆయన అన్నారు ఉద్యోగులు , ప్రజాప్రతినిధులు కలిస్తేనే ఫలితాలు వస్తాయని చెప్పారు. అధికారులు ఎప్పుడూ నష్టపోయిన బాధితుల వైపు ఉండాలన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో తమ అభిప్రాయాలను నిస్సంకోచంగా రాజకీయాలను పక్కన పెట్టి ఓపెన్ గా తెలియజేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాసనసభ్యులకు స్పష్టం చేశారన్నారు. ఫలితంగానే ప్రజల ఆకాంక్షైన రాజన్న సిరిసిల్ల ఏర్పాటు విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగలి... ఆదిశగా సక్సెస్ అయ్యామన్నారు.జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేస్తేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు ప్రజలకు సుపరిపాలనను అందిస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలని కోరారు. రాష్ట్ర పవర్ లూం,టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ అధికారులు ఉద్యోగుల సహకారం వల్లే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సేవలు, సులభంగా వేగంగా పొందగలుగుతున్నారని అన్నారు. సాధించిన ప్రగతితో స్ఫూర్తి పొందుతూ, ఉత్తేజితమై జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు పునరకింతం కావాలని అన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆత్మ శంకరయ్య మాట్లాడుతూ...

ప్రజాస్వామ్య స్తంభానికి నాలుగు ప్రధాన పిల్లర్లు అన్నారు న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థ శాసన వ్యవస్థ మీడియా ఈ నాలుగు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుంతన్నారు. ప్రధానంగా ఉద్యోగుల పనితీరుతోనే ప్రభుత్వానికి గుర్తింపు లభిస్తుందన్నారు.

ప్రజాకాంక్షలను గుర్తించే ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాజన్న సిరిసిల్ల ను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ ప్రత్యేక చొరవతో సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో రాజన్న సిరిసిల్ల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.రైతు బంధు సమితి అధ్యక్షులుఆకునూరి శంకరయ్య మాట్లాడుతూ... తొమ్మిదేండ్ల తెలంగాణ ప్రస్థానంలో ఎన్నో చారిత్రక నిర్ణయాలు, మరెన్నో విప్లవాత్మక సంస్కరణలు అని చెప్పారు. ప్రజలే కేంద్రంగా సాగిన తెలంగాణ సంస్కరణల పథం యావత్ భారతావనికే ఆదర్శంగా నిలిచిందన్నారు. వ్యవసాయ శాఖ చేపట్టిన సంస్కరణల ఫలితాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో అందుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూభూమి చుట్టూ అల్లుకున్న సమస్యల కు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణి నీ తెచ్చిందన్నారు. ధరణితో భూలావాదేవీలు సులభంగా వేగంగా చేయడంతో పాటు పారదర్శక , ట్యాంపరింగ్ కు అవకాశం లేని రికార్డుల నిర్వహణ ఉంటుందన్నారు. భూ సమస్యలు తగ్గాయని అన్నారు . వివిధ కేటగిరీల కింద 37వేల భూ సమస్యలను జిల్లాలో ఆన్లైన్ విధానంలో పరిష్కరించమన్నారు. 9 మండలాలను 13 మండలాలుగా పునర్వ్యవస్థీకరణ చేసుకోవడంతోపాటు కొత్తగా వేములవాడను కూడా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరిగిందన్నారు అలాగే వ్యవసాయ పంచాయతీరాజ్ రోడ్లు భవనాల శాఖలు కూడా చేపట్టిన సంస్కరణలు మంచి స్పందన లభించింది అన్నారు కొత్త పంచాయతీరాజ్ చట్టం ద్వారా విధులు బాధ్యతలతో పాటు జవాబుతారు తను కూడా పెరిగింది అన్నారు కొత్తగా ఏర్పాటు చేసిన 56 గ్రామపంచాయతీ ల వల్ల ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగడంతో పూట ఆ మేరకు సేవలు పెరిగాయి అన్నారు మున్సిపల్ చట్టంలో ప్రత్యేకంగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించడం వల్ల పట్టణాలు హరిత శోభను సంతరించుకున్నాయన్నారు టీ ఎస్ బి పాస్ వల్ల భవన నిర్మాణ అనుమతులు సులభమై తక్షణమే అనుమతులు వస్తున్నాయన్నారు. జిల్లా లేఅవుట్ కమిటీ ఏర్పాటు వల్ల క్రమానుగత పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.టీఎస్ ఐపాస్ వల్ల సింగిల్ విండో విధానంలో త్వరితగతిన అనుమతులు నిర్దిష్ట కాలపరిమితితో కూడిన అనుమతులను మంజూరు చేస్తున్నమన్నారు. జిల్లాలో టి ఎస్ ఐపాస్ ద్వారా 8000 మందికి ఉపాధి కల్పించామన్నారు.

గ్రివేన్స్ రిడ్రేసెల్ సెల్ లో జిల్లాకు ప్రధానమంత్రి అవార్డు రావడం మనందరికీ గర్వకారమన్నారు.

సుపరిపాలనకు ఆకాశమే హద్దని ఇది కంటిన్యూస్ ప్రాసెస్ అని తెలిపారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూదేశంలోనే ఫ్రెండ్లీ పోలీసింగ్ గా తెలంగాణ పోలీసులకు మంచి పేరు ఉందన్నారు. అలాగే పాస్పోర్ట్ వెరిఫికేషన్ లో తెలంగాణ ముందుంది అన్నారు. ప్రభుత్వ సహకారం, పోలీసుల కృషివల్లే తెలంగాణలో శాంతి భద్రతలు బాగున్నాయన్నారు.సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళా చక్రపాణి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం స్వయంపాలనలోసుపరిపాలనకు పెద్దపీట వేసిందన్నారు కొత్త జిల్లాలు మండలాలు గ్రామాల ఏర్పాటుతో ప్రజలకు పాలన చెరువ అయ్యిందన్నారు.వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థం మాధవి మాట్లాడుతూ సుపరిపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలలో ప్రజాప్రతినిధులుగా భాగస్వామ్యం అవడం మా అదృష్టం అన్నారు.

ఆకట్టుకున్న సుపరిపాలన లఘు చిత్రం

తెలంగాణ సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసంబంధాల అధికారి మామిండ్ల దశరథం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పిబి శ్రీనివాస చారి లు రూపొందించిన లఘు చిత్రం వీక్షకులను అమితంగా కట్టుకుంది . స్వరాష్ట్ర నీ సిద్ధించాక వివిధ రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లో ఏర్పాటు గురించి లఘు చిత్రంలో సవివరంగా వివరించారు. కెమెరా,సాంకేతిక సహకారం దయానంద్ జాన అందించగా,వీడియో ఎడిటింగ్ఆనంద్ గుండెల్లి చేశారు.కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు బి సత్యప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్ , ఆర్డీఓ శ్రీనివాసరావు ,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాస చారి, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

జూన్11 న కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కవి సమ్మేళనం - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, జూన్ 10 (నేటి నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

జూన్ 11న (ఆదివారం) కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఉదయం 10 గంటలకు కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతి పై కవితలు ఉండాలన్నారు. కవితలు తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో ఉండ వచ్చని తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనటకు ఇదివరకు నమోదు చేసుకున్న కవులే కాకుండా, ఆసక్తి కలిగిన వారు

నేరుగా నిర్ణీత సమయం లోగా కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్య లో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

హైదరాబాద్ నగరం తర్వాత ఖమ్మం నగరం అభివృద్ధిలో దూసుకుపోతుంది: మంత్రి పువ్వాడ

ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ నగరం తర్వాత, ఖమ్మం నగరం అభివృద్ధిలో దూసుకుపోతూ, ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

శనివారం నగర పాలక సంస్థ కార్యాలయ భవన ప్రారంభోత్సవం జరిగి సంవత్సరం అయిన సందర్భంగా కార్యాలయంలో కేక్ కోసి, సంబురాలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పారిశుద్ధ్య విషయంలో నగరం ఎంతో ప్రగతి సాధించిందన్నారు. సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్లినట్లు, మార్కెట్లు, డ్రైనేజీలలో కొత్త పుంతలు తొక్కినట్లు ఆయన తెలిపారు. గతంలో చెత్తకుప్పలు కనపడేవని, ఇప్పుడు ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని అన్నారు. మేయర్, కమిషనర్ లు సమన్వయంతో, ప్రతి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గకుండా, అభివృద్ధిలో రాజీలేకుండా ముందుకు సాగుతున్నారన్నారు. ట్యాక్సుల వసూలు, అభివృద్ధి పనులు, కార్పొరేషన్ కి ఏం కావాలో అవి మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారన్నారు.

అద్దె ట్రాక్టర్ ల స్థానంలో క్రొత్త ట్రాక్టర్ ల కొనుగోలు చేసినట్లు, నగర పాలకకు క్రొత్త వాహనాలు సమకూర్చుకున్నట్లు ఆయన తెలిపారు. టీఎస్ బి-పాస్ ప్రవేశపెట్టి, సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్లారని మంత్రి అన్నారు. వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల అభివృద్ధి, వాటిని ప్రజల్లోకి విస్తృత ప్రచారం కావించారన్నారు. నగరం, అన్ని రంగాల్లో ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ పాతిమా జోహారా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా సౌలభ్యం కోసం.. రాష్ట్రంలో అనేక సంస్కరణలు : స్పీకర్ పోచారం

నిజామాబాద్, జూన్ 10:రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలనా సౌలభ్యం కోసం సీఎం కేసీఆర్ అనేక సంస్కరణలను తీసుకొచ్చారని శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలో శనివారం 'సుపరిపాలన దినోత్సవం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పొతంగల్‌లోరూ. 2 కోట్లతో నూతనంగా నిర్మించనున్న మండల కాంప్లెక్స్ భవన నిర్మాణానికి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం పొతంగల్ సాయిబాబా ఆలయ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిచడం కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతోనే పని చేస్తే సంక్షేమ పథకాలు అమృతం లాగా ఉంటాయన్నారు. ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించేలా పరిపాలన సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన జరిగిందన్నారు. నూతన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు అయ్యాయన్నారు. 62 మున్సిపాలిటీలు ప్రస్తుతం 142కు పెరిగాయన్నారు. సీఎం కేసీఆర్‌కు బాన్సువాడ నియోజకవర్గంపైన ప్రత్యేకంగా ప్రేమ ఉండడంతో నిధులు భారీగా వస్తున్నాయన్నారు. బీసీ కుల వృత్తిదారుల కోసం రూ.లక్ష రూపాయల 100 శాతం సబ్సిడీపై రుణ సౌకర్యం అందిస్తున్నామన్నారు. అర్హులైనవారు ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం మంజూరైన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పక్కనే ఉన్న మహారాష్ట్రలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు. అక్కడి ప్రజలు బీఆర్ఎస్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ చల్లగా.. నిండు నూరేళ్లు బాగుండాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

లయన్స్ క్లబ్ 320జి జిల్లా కేబినెట్ ప్లాస్టిక్ అవేర్నెస్ చైర్మన్‌గా రాపెల్లి శ్రీధర్...

రాజన్న సిరిసిల్ల,జూన్ 10:(నేటినిజం ప్రతినిధి): లయన్స్ క్లబ్ 320జి జిల్లా కేబినెట్ ప్లాస్టిక్ అవేర్నెస్ చైర్మన్ గా రా పెల్లి శ్రీధర్ ను శనివారం నియమించారు. ఈ సందర్భంగా రావల్లి శ్రీధర్ మాట్లాడుతూ.గత సంవత్సరం వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా తాను చేసిన సేవలను గుర్తించి అవేర్నెస్ చైర్మన్ గా నియమించినట్లు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా గవర్నర్ హన్మండ్ల రాజిరెడ్డి, వేములవాడ లయన్స్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 320జి జిల్లా కేబినెట్ ప్లాస్టిక్ అవేర్నెస్ చైర్మన్ గా 86 క్లబ్ లకు ప్రాతినిధ్యనీ వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పదవి కాలం ఒక సంవత్సరం ఉంటుందని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి సేవా కార్యక్రమాలు ద్వారా జిల్లా లోని 92 లయన్స్ క్లబ్ లలో ప్లాస్టిక్ బూతాన్ని తరిమి కొట్టే ప్రయత్నం అయా క్లబ్ ల అధ్యక్షులు కార్యవర్గ సభ్యుల సహకారం తో చేస్తానని అన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటు కరీంనగర్ వాసుల చిరకాల వాంఛ : మంత్రి గంగుల

కరీంనగర్, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటు కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ అని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సైతం వైద్య విద్యను అభ్యసించేందుకు సీఎం కేసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారని వివరించారు.

రెండు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నచోట ప్రభుత్వ మెడికల్ కాలేజీ రావడం అరుదైన విషయమని, సీఎం కేసీఆర్ చొరవతో కరీంనగర్‌లో సాధ్యపడిందని అన్నారు. కరీంనగర్‌లో ఇప్పటికే రెండు ప్రైవేటు మెడికల్ కాలేజీలో ఉన్నాయని వివరించారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాకు కూడా ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చిందన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకతో హైదరాబాద్, వరంగల్ తర్వాత కరీంనగర్ మెడికల్ హబ్ గా మారనుందని తెలిపారు.

దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లాకు సంబంధించిన మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వడంలో ఆలస్యం చేసిందని మండిపడ్డారు.సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. నూతన భవనంలో ఆగస్టు 8 నుంచి క్లాసులు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలోనే క్లాసులు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

రాష్ట్రంలోనే అత్యధికంగా 48.9 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);?: నగరంలో ఎండల తీవ్రతకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 48.9 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదైంది. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. జూన్‌లోనే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ వేడిమిని తట్టుకోలేక ఉపాధి, వ్యవసాయ కూలీల అవస్థలు పడుతున్నారు. భూపాలపల్లి సింగరేణి కోల్‌మైన్‌లో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటింది.

తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్

- ఫ్రెండ్లీ పోలీసింగ్,అధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మెరుగైన సేవలు
- షీ టీమ్,భరోసా సెంటర్ల ఏర్పాట్ల ద్వారా మహిళలకు భద్రత

ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలసి ప్రారంభించిన రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. ఖమ్మం పోలీసు కమిషనరేట్ రూరల్ డివిజన్ రఘునాథపాలెం మండలపరిధిలో 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలసి రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏమ్మెల్సీ తాత మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహ్మద్ మహమూద్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గత తొమ్మిది ఏళ్లలో తెలంగాణ ప్రభుత్వం స్నేహపూర్వక పోలీసింగ్ తో సహా పోలీసు శాఖలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందని కొనియాడారు. తెలంగాణ పోలీసులు అద్భుతమైన పనితీరుతో దేశంలో నెంబర్ వన్ పోలీసింగ్ గా పేరు తెచ్చుకున్నార న్నారు. తెలంగాణ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించడం ద్వారా అనేక కేసులను చేదించగలుగుతున్నారని చెప్పారు. తెలంగాణలో మహిళల భద్రత అత్యంత ప్రాముఖ్యత ఇచ్చామని, వారి సమస్యలను పరిష్కరించడానికి, వారికి భద్రత కల్పించడానికి షీ టీమ్స్, భరోసా, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పరచుకుని వారి సమస్యలను పరిష్కరించడంలో విజయం సాధించారన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం ఏర్పడిన తరువాత స్థానిక ప్రజలకు అందుబాటు లో వుండేవిధంగా ఒకచోట మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మించడం గర్వించదగ్గ అంశమని అన్నారు. గతంలో జిల్లా కేంద్రానికి దగ్గరలో వున్నప్పటికి రోడ్లు,మంచినీటి సౌకర్యం లేక అభివృద్ధికి ఆమడదూరంలో వుండే రఘునాథపాలెం మండలానికి గడచిన తొమ్మిది ఏళ్లలో రూపురేఖల మార్చి పరిపూర్ణమైన అభివృద్ధి సాధించామని అన్నారు. ఇళ్ల పట్టాల కోసం గత 20 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పోలీస్ అమరవీరుల కుటుంబాలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ గౌతమ్ చోరవతో 21 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషకర మైనదని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. కార్యక్రమంలో ఏమ్మెల్యే హరిప్రియ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కొండబాల కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ లాడఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ట్రైనీ ఏ ఎస్పి అవినాష్ కుమార్, జడ్పీటీసీ మాలోతు ప్రియాంక, ఎంపీపీ భుక్యా గౌరీ, సర్పంచ్ గుడిపూడి శారధ, ఏసీపీ భస్వారెడ్డి, సిఐ రాజిరెడ్డి, ఎస్సై రవి పాల్గొన్నారు.

హోంమంత్రి మైమూద్ అలీకి స్వాగతం పలికిన మంత్రిపువ్వాడ, ఎమ్మెల్సీ తాతామధు



ఖమ్మం, జూన్ 10: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల పోలీస్ స్టేషన్,తహశీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఖమ్మం విచ్చేసిన రాష్ట్ర హోం మంత్రి మైమూద్ అలీకి ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ నందు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93.
E-mail :netinijam93@gmail.com.